


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 66 | బుధవారం 5 ఆగష్టు 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## అన్నదాతకు వరం.. పీఎం కిసాన్ మాన్‌ధన్

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన పథకం రైతులకు వరంగా మారనుంది. రైతులు వృద్ధాప్యంలోకి వచ్చిన తర్వాత ఆర్థికంగా ఇబ్బందులు పడ కుండా ఉండేందుకు కేంద్రప్రభుత్వం పీఎం కిసాన్ మాన్‌ధన్ యోజన పథకాన్ని తీసుకు వచ్చింది. వృద్ధాప్యంలోకి వచ్చాక చాలామంది రైతుల కు ఎలాంటి ఆదాయ వనరులు ఉండవు.



2


## వాషింగ్టన్‌లో కార్చిచ్చు బీభత్సం: 65,000 మంది తరలింపు..

- అమెరికాలోని వాషింగ్టన్‌ను వణికిస్తున్న కార్చిచ్చులు
- ఒక కార్చిచ్చుకు కారణమయ్యాడనే ఆరోపణలతో వ్యక్తి అరెస్ట్
- వందలాది ఇళ్లు, నిర్మాణాలు అగ్నికి ఆహుతి
- మంటలను అదుపులోకి తెచ్చేందుకు అధికారుల తీవ్ర యత్నం



2

## గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం రూ.9.74 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్న సీఎం



2

- రెండేళ్లలో రూ.1.49 లక్షల కోట్ల సంక్షేమం, రూ.30,607 ఉద్యోగాలు అందించామని వెల్లడి
- అమరావతి, పోలవరం పూర్తి చేసి తీరతామని స్పష్టం చేసిన చంద్రబాబు
- విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా ట్రిపుల్ ఇంజన్ గ్రోత్ వ్యూహంతో సమగ్రాభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి పై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం నాడు శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనను "విధ్వంసం"గా అభివర్ణిస్తూ, తమ ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్నది "పునర్నిర్మాణం" అని స్పష్టం చేశారు.ు2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని, సంస్థలను నిర్వీర్యం చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని తీవ్ర స్థాయిలో విమర్శించారు.

## బీఆర్ఎస్‌కు క్షుద్రపూజలు చేయడం అలవాటని టీపీసీసీ చీఫ్ ఆరోపణ



2

- మాజీ మంత్రి హరీశ్ రావు ఆలయాల పర్యటనల పై ప్రశ్నలు
- జూన్ 2, జులై 23 తేదీల్లో హరీశ్ ఎక్కడున్నారో చెప్పాలని డిమాండ్
- పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని పట్టించుకోలేదన్న మహేష్ గౌడ్
- తెలంగాణ ప్రజలకు ఆ పార్టీ క్షమాపణ చెప్పాలని వ్యాఖ్య

## నైతిక విలువలతోనే సంపూర్ణ విద్యా వికాసం



2

- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో చాగంటి కోటేశ్వరరావు భేటీ
- నైతిక విలువలతో కూడిన విద్య ఆవశ్యకతపై కీలక చర్చ
- విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ప్రభుత్వ పాఠశాలల్లో నైతిక విలువల బోధనపై సమీక్ష

## తెలంగాణలో అగమ్యగోచరంగా ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి: హరీశ్‌రావు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడియాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవల ను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు.



2

## నామినేషన్ పత్రాలను రేవంత్ రెడ్డి సొంతంగా నింపగలరా: ధర్మపురి అరవింద్ సవాల్



2

- ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి రేంత్ రెడ్డి దారుణ వ్యాఖ్యలు చేశారన్న అరవింద్
- విద్య పట్ల కనీస చిత్తశుద్ధి లేని వ్యక్తి అంటూ విమర్శలు
- రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా తయారైందని వ్యాఖ్య

VARTHA SAKSHAMU
RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



## అన్నదాతకు వరం.. పీఎం కిసాన్ మాన్‌ధన్

ఈ నేపథ్యంలో వయస్సు పైబడిన చిన్న, సన్నకారు రైతులకు అండగా ఉండేందుకు కేంద్రం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఈ పథకం కింద 60ఏళ్ల నిండాక రైతులకు ప్రతీనెల రూ.3వేల చొప్పున పింఛన్ జీవితకాలం అందుతుంది. 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న రైతులు ఈ పథకం లో చేరేందుకు అర్హులు. భూ రికార్డుల్లో తమ పేరు ఉండి రెండు హెక్టార్ల వరకు సాగు చేసేందుకు వీలుగా భూమి ఉన్న వారు ఈ పథకం కింద పేర్లు నమోదు చేసుకోవచ్చు.ఎప్పుడు నమోదు చేసుకున్నా పెన్షన్ 60ఏళ్ల దాటాకే వస్తుంది. నేషనల్ స్కీం, ఈఎస్ఐ స్కీం, ఈపీఎఫ్‌వో పరిధిలో ఉన్నవారు, ఏదైనా ఇతర చట్టబద్ద సామాజిక భద్రతా పథకాల పరిధిలో ఉన్నవారు, ఉన్నత ఆర్థికస్థితి కలిగినవారు, టాక్స్ పరిధిలో ఉన్నవారు, టాక్స్‌పేయర్లు ఈ పథకానికి అర్హులు కారు. ఈ పెన్షన్ అందేవరకు కొంత ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. పథకంలో చేరే వారి వయస్సును బట్టి ప్రీమియం ఉంటుంది.రైతు చెల్లించినంతే ప్రభుత్వం కూడా తన వంతుగా బీమా కంపెనీకి నగదు జమచేస్తుంది.

**దరఖాస్తు చేసుకోవడం ఇలా..**

పీఎం కిసాన్ మాన్‌ధన్ లబ్ధి దారులు కామన్ సర్వీస్ సెంటర్ (సీఎంఎస్) పీఎం కిసాన్ సీఎం కేఎంవై పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రైతు మొదట తన ఆధార్‌నంబర్ ఎంటర్ చేయాలి. పీఎం కిసాన్ పథకానికి నమోదైన బ్యాంక్‌ఖాతా నుంచి ప్రీమియం డబ్బులను చెల్లించాలి. ప్రతీనెల ఆటోమేటిక్ గా డబ్బులు ఖాతా నుంచి పథకానికి జమ అవుతాయి. నామినీ వివరా లను నమోదు చేయాలి. మాన్‌ధన్ దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకొని రైతుసంతకం చేసి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి. వెంటనే మీకు పీఎం కిసాన్ మాన్‌ధన్ పింఛన్ కార్డు జనరేట్ అవుతుంది. కార్డును డౌన్‌లోడ్ చేసుకోవాలి. ప్రతీనెల బ్యాంక్ ఖాతా నుంచి ప్రీమియం డబ్బులు పీఎంకేఎంవై పథకానికి ఆటోమె టిక్‌గా జమ అవుతాయి. పీఎం కిసాన్‌మాన్‌ధన్ లబ్ధిదారులు కాన్‌ట్రిబ్యూటెడ్ సీఎస్‌సీలో మాన్యువల్‌గా దరఖాస్తు చేసుకొని ఫింఛన్ కార్డు డౌన్‌లోడ్ చేసు కోవచ్చు. ప్రీమియం డబ్బులను నగదు రూపంలో చెల్లించాలి. ఆ తరువాత బ్యాంక్ ఖాతాను జత చేసుకోవాలి.

## వాషింగ్టన్‌లో కార్చిచ్చు బీభత్సం: 65,000 మంది తరలింపు..

అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రం కార్చిచ్చుల ధాటికి వణికిపోతోంది. తూర్పు వాషింగ్టన్‌లోని స్పోకేన్ నగరం మరియు దాని పరిసర ప్రాంతాల్లో మంటలు వేగంగా వ్యాపిస్తుండటంతో సుమారు 65,000 మందికి పైగా నివాసితులు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఈ విపత్తులో వందలాది ఇళ్లు, ఇతర కట్టడాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఒక కార్చిచ్చుకు కారణమయ్యాడనే ఆరోపణలతో 37 ఏళ్ల వ్యక్తిని అధికారులు అరెస్ట్ చేశారు. స్పోకేన్ నగరం సమీపంలో చెలరేగిన మూడు ప్రధాన కార్చిచ్చులు ఇంకా అదుపులోకి రాలేదని అధికారులు వెల్లడించారు. తమ ప్రాంతం ఎదుర్కొన్న అత్యంత భయంకరమైన ప్రకృతి విపత్తు ఇదేనని స్పోకేన్ మేయర్ లీసా బ్రౌన్ బీబీసీకి తెలిపారు. ప్రాణనష్టంపై ఆరా తీస్తున్నామని, ఆస్తి నష్టాన్ని సమీక్షిస్తున్నామని వివరించారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 700కు పైగా నిర్మాణాలు కాలిబూడిదయ్యాయని అమెరికన్ రెడ్ క్రాస్ ప్రాథమికంగా నిర్ధారించింది. 'ఓల్డ్ ట్రెయిల్స్ ఫైర్' ఘటనకు సంబంధించి ఆరోన్ ఎఫ్. ఫారినాకి (37) అనే వ్యక్తిని ఫస్ట్-డిగ్రీ ఆరోపణల కింద అరెస్ట్ చేసినట్లు స్పోకేన్ కౌంటీ షెరీఫ్ జాన్ నోవెల్స్ వెల్లడించారు. నిందితుడిని 1 మిలియన్ డాలర్ల బాండ్‌పై అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వారాంతంలో చెలరేగిన మంటల వల్ల సర్వం కోల్పోయిన కొందరు బాధితులు సోమవారం తమ ఇళ్లకు చేరుకుని, అక్కడ మిగిలిన కాలిపోయిన శిథిలాలను చూసి కన్నీటిపర్యంతమయ్యారు. "ఇక్కడ కాపాడుకోవడానికి ఏమీ మిగల్లేదు" అని 76 ఏళ్ల మిరియం సిమ్ అనే వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేశారు. స్పోకేన్ కౌంటీలో శనివారం ప్రారంభమైన మంటలు దాదాపు 8,026 ఎకరాలకు పైగా విస్తరించాయి. వాతావరణం కొంత అనుకూలించడంతో మంటలను అదుపు చేసే ప్రక్రియలో పురోగతి కనిపిస్తోందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. అయినప్పటికీ, ప్రధాన కార్చిచ్చులు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదని వారు స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో నెలకొన్న తాజా పరిస్థితులపై రాష్ట్ర గవర్నర్ బాబ్ ఫెర్గుసన్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. కార్చిచ్చు వేగంగా విస్తరిస్తుండటంతో ప్రభావిత ప్రాంతాల్లోని ఇళ్లను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ వారం ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.

## విజయ్ ప్రభుత్వం పై స్టాలిన్ తీవ్ర ఆగ్రహం

తమిళనాడులో డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్, అనంతరం విడుదల వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ పరిణామంపై ఉదయనిధి తండ్రి, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్రస్థాయిలో స్పందించారు. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకే (తమిళగ వెట్రి కళగం) ప్రభుత్వం అహంకార పూరితంగా వ్యవహరిస్తోందని ఆయన ధ్వజమెత్తారు."అహంకారం వినాశనానికి దారితీస్తుంది. అహంభావం మితి మీరితే పతనం మరింత వేగవంతం అవుతుంది" అని ఆయన హెచ్చరిం చారు. ప్రముఖ నటి త్రిషను ఉద్దేశించి ద్వంద్వార్థాలు వచ్చేలా వ్యాఖ్యానిం చారన్న ఆరోపణలతో పోలీసులు ఉదయనిధి స్టాలిన్‌ను మంగళవారం అరెస్టు చేశారు. సుమారు నాలుగు గంటలపాటు విచారించిన అనంతరం ఆయనను విడుదల చేశారు. అయితే, తన ప్రసంగంలో ఎలాంటి అసభ్యత లేదని ఉదయనిధి స్పష్టం చేశారు. కావేరి జలాల సాధనలో, మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని అడ్డుకోవడంలో ప్రభుత్వ వైఫల్యాలను తాను ప్రశ్నించినం దుకే, కక్షపూరితంగా ఈ చర్యలు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై స్పందించే ధైర్యం లేక, కావేరి అంశం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ప్రభుత్వం ఉదయనిధిని అరెస్ట్ చేసిందని ఎం.కె. స్టాలిన్ విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ఒక్కరోజు ముందు ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని, ఆయనను సభకు హాజరుకాకుండా అడ్డుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు.

## గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం రూ.9.74 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్న సీఎం

2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని, ఇది ఒక నిశ్శబ్ద విప్లవం అని చంద్రబాబు అభివర్ణించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితులు నెలకొన్నాయని, స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి కూడా లేదని అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలన ప్రారంభమైందని, అమరావతిని ఆపేసి, పోలవరాన్ని నిర్వీర్యం చేసి, పారిశ్రామికవేత్తలను తరిమికొట్టి "బ్రాండ్ ఆంధ్రప్రదేశ్"ను పూర్తిగా దెబ్బతీశారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు అనునిత్యం శ్రమిస్తున్నామని తెలిపారు.

**విభజన నష్టం కంటే విధ్వంసమే ఎక్కువ**

2014లో రాష్ట్ర విభజన బాధాకరమైనప్పటికీ, 2019–24 మధ్య జరిగిన విధ్వంసం అంతకంటే భయంకరమైన మానసిక వేదనను మిగిల్చిందని చంద్రబాబు అన్నారు. విభజన సమయంలో 58% జనాభాకు 46% వనరులే వచ్చాయని, అయినా ఐదేళ్లలో కష్టపడి ఆర్థిక వ్యవస్థను ఒక దారికి తెచ్చామని గుర్తుచేశారు. కానీ, గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ నాశనం చేసిందని, అధికారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి, రాష్ట్రాన్ని అగమ్యగోచర స్థితిలోకి నెట్టిందని విమర్శించారు.

**ఆర్థిక గమనం.. రాష్ట్రాల మధ్య వ్యత్యాసం**

గత ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం విపరీతంగా పెరిగిపోయిందని చంద్రబాబు అంకెలతో సహా వివరించారు. "2014–15లో తెలంగాణ, ఏపీ మధ్య తలసరి ఆదాయ వ్యత్యాసం రూ.30,201గా ఉండేది. మా ఐదేళ్ల పాలనలో దాన్ని రూ.25,000కు తగ్గించగలిగాం. కానీ, 2019–24 మధ్య కాలంలో ఈ వ్యత్యాసం ఏకంగా రూ.1,06,854కు పెరిగిపోయింది. ఒకవేళ 2014–19 మధ్య సాధించిన 13.5% వృద్ధిరేటు కొనసాగి ఉంటే, రాష్ట్రానికి అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చేది. అప్పుడు అప్పులు చేయాల్సిన అవసరం ఉండేది కాదు" అని ఆయన విశ్లేషించారు.

**అప్పుల ఊబిలోంచి బయటపడేస్తున్నాం**

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.9.74 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ముంచిందని, నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ఏపీ 'జీరో డెట్ సస్టైనబిలిటీ' స్థితికి చేరిందని, అంటే అప్పు పుట్టని దుస్థితికి వచ్చిందని చంద్రబాబు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో ఉన్న రూ.48,616 కోట్ల బిల్లుల్లో ఇప్పటికే రూ.29,000 కోట్లకు పైగా చెల్లించామని, ఉద్యోగుల బకాయిలు రూ.30,849 కోట్లు క్లియర్ చేశామని వివరించారు. అధిక వడ్డీలకు తీసుకున్న రూ.50,000 కోట్ల విలువైన 370 రుణాలను పునఃసమీక్షించి (రీ-నెగోషియేట్), ఏటా రూ.1,100 కోట్ల చొప్పున మొత్తం రూ.8,269 కోట్లు ఆదా చేశామన్నారు. నిధులు పక్కదారి పట్టడంతో నిలిచిపోయిన 86 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించి, రూ.29,890 కోట్లు డ్రా చేయగలిగామని తెలిపారు.

## బీఆర్ఎస్‌కు క్షుద్రపూజలు చేయడం అలవాటని టీపీసీసీ చీఫ్ ఆరోపణ

బీఆర్ఎస్ పార్టీకి క్షుద్రపూజలు చేయడం ఒక అలవాటుగా మారిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఇటీవల కొన్ని ఆలయాలను సందర్శించడంపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్ గౌడ్ మాట్లాడారు. జూన్ 2న తిరుచ్చి, జులై 23న శివమొగ్గకు హరీశ్ రావు ఎందుకు వెళ్లారని ఆయన నిలదీశారు. ఆయా తేదీల్లో హరీశ్ రావు ఎక్కడ ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలకు సంబంధించి తన వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని మహేశ్ గౌడ్ వెల్లడించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ తెలంగాణకు చేసిందేమీ లేదని, అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజల నమ్మకాన్ని బీఆర్ఎస్ పూర్తిగా కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. చేసిన తప్పులకు గాను బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణలో అగమ్యగోచరంగా ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి: హరీశ్‌రావు

గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడియాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు. గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో TVVP పరిధిలోని ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరం గా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

**అధికార యంత్రాంగమే లేకుండా పోయింది..**

ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో TVVPని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభుత్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావించారు.

**వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారు..**

దాదాపు మూడేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టకరమని హరీశ్‌రావు అన్నారు. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతోందని తెలిపారు. రోడ్డెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## నైతిక విలువలతోనే సంపూర్ణ విద్యా వికాసం

ప్రముఖ ప్రవచనకర్త, నైతిక విలువల సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు మంగళవారం రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఉండవల్లిలోని మంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో.. విద్యా వ్యవస్థలో నైతిక విలువల ప్రాముఖ్యత, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే అంశాలపై వీరిద్దరి మధ్య కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులను సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దాలంటే నైతిక విలువలతో కూడిన విద్య అందించడం ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. చిన్నతనం నుంచే పిల్లల్లో మానవతా విలువలు, క్రమశిక్షణ, నైతికత వంటి గుణాలను పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన మంత్రికి వివరించారు. కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, సంపూర్ణ వికాసం దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో చాగంటి కోటేశ్వరరావు దిశానిర్దేశంలో రూపొందించిన నైతిక విలువల పాఠ్యాంశాలను 'నో బ్యాగ్ డే' రోజున బోధిస్తున్న సంగతి తెలిసిందే. నైతిక విలువలతో కూడిన విద్య ద్వారానే సమగ్ర విద్యా వికాసం సాధ్యమని నమ్మిన ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగస్వామి కావడం పట్ల చాగంటి సంతోషం వ్యక్తం చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి లోకేశ్ స్వయంగా చాగంటి గారిని కారు వద్దకు వచ్చి వినయపూర్వకంగా సాగనంపారు.

## నామినేషన్ పత్రాలను రేవంత్ రెడ్డి సొంతంగా నింపగలరా: ధర్మపురి అరవింద్ సవాల్

ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం చేసిన వ్యాఖ్యలు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల ఆత్మస్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య పట్ల కనీస చిత్తశుద్ధి లేని వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉండటం ఏమాత్రం సరైనది కాదని విమర్శించారు. సీఎం వద్ద ఉన్న విద్యాశాఖ బాధ్యతలను వెంటనే మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తే బాగుంటుందని సూచించారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను రేవంత్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన అరవింద్... ఎవరి సహకారం కూడా తీసుకోకుండా సీఎం నామినేషన్ పత్రాలనైనా సొంతంగా నింపగలరా అని సవాల్ విసిరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా తయారైందని కనీసం బ్లాక్ బోర్డులు, చాక్ పీసులు, సరైన మరుగు దొడ్లు కూడా లేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ పాఠశాలనైనా సందర్శించారా అని ప్రశ్నించారు. ఉన్న పాఠశాలలను బాగుచేయడం వదిలేసి, కొత్త నిర్మాణాల పేరుతో కమీషన్లు దండుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా విద్యా రంగానికి ప్రాధాన్యమిచ్చి సమస్యలను పరిష్కరించాలని ఎంపీ డిమాండ్ చేశారు.

## సరిహద్దులో చైనా శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్..

భారత సరిహద్దు వెంబడి చైనా తయారీకి చెందిన దాదాపు 250 ఎస్‌హెచ్-15 శతఘ్నులను పాకిస్థాన్ మోహరించినట్లు వెలువడిన వార్తల పై భారత్ తీవ్రంగా స్పందించింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి 'అవసరమైన ప్రతి చర్య' తీసుకుంటామని మంగళవారం స్పష్టం చేసింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, దేశ రక్షణకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తేల్చిచెప్పారు. చైనాకు చెందిన 'నొరింకో' సంస్థ నుంచి 236 ఎస్‌హెచ్-15 శతఘ్నుల కొనుగోలుకు పాకిస్థాన్ 2019లో ఒప్పందం కుదుర్చుకుంది. 2022 నుంచి వీటి సరఫరా ప్రారంభం కాగా, భారత్ సరిహద్దులకు ఎదురుగా ఉన్న గుజ్రాన్‌వాలా, సియాల్‌కోట్, జలాల్‌పూర్ జట్టాన్ సెక్టార్లలో వీటిని మోహరించారు. ముఖ్యంగా షకర్‌గఢ్ బల్జ్ సమీపంలో వీటిని అధికంగా కేంద్రీకరించారు. రాకెట్ సాంకేతికత సాయంతో ఇవి 50 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్'ను ఈ సందర్భంగా ప్రస్తావించిన జైస్వాల్, ఆనాడు పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పామని గుర్తు చేశారు. మరోవైపు, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో (పీవోకే) ఇటీవల నిర్వహించిన స్థానిక ఎన్నికలను ఆయన 'పూర్తి బూటకం'గా అభివర్ణించారు. ప్రజల అసమ్మతిని అణచివేసేందుకు పాకిస్థాన్ బలప్రయోగం చేస్తోందని, జూన్ నుంచి ఇప్పటివరకు సుమారు 90 మంది పౌరులు మరణించారని ఆరోపిం చారు. తమ భూభాగంలోని ఉగ్రవాద స్థావరాలను తక్షణమే నిర్మూలించాలని ఆయన పాకిస్థాన్‌ను డిమాండ్ చేశారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
బుధవారం 5 ఆగష్టు 2026

## అప్పులతో ఆత్మహత్య చేసుకున్న రైతుబాలస్వామి గౌడు కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం అందించాలి

**-ఏపీ రైతు సంఘం డిమాండ్**

కొత్తపల్లి ఆగస్టు 4 వార్త సాక్ష్యం

కొత్తపల్లి మండలం కొత్త మాడుగుల గ్రామంలో బాల స్వామి గౌడ్ తనకున్న రెండు ఎకరాల సొంత పొలంతో కౌలుకు తీసుకొని మరొక 40 ఎకరాల భూమిలో మొక్కజొన్న మినుము తదితర పంటలు వేసి లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి నా సరైన పంటలు రాక వచ్చిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పులు చేయడం అప్పులకు వడ్డీలు పెరగడం ఈ సంవత్సరం మళ్లీ అప్పులు చేసి పంటలు వేసిన వర్షాలు లేకపోవడంతో పంటలు వచ్చే పరిస్థితి లేదని అప్పులు తీర్చేఅవకాశంలేదనీభావించి ఆత్మహత్య చేసుకున్నాడని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ.రాజశేఖర్,జిల్లా సహాయ కార్యదర్శిటి. వెంకటేశ్వరరావు ఆ కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాలస్వామి గౌడ్ కు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారని బ్యాంకు లోన్స్ తోపాటుప్రైవేటు అప్పులు కలిపి 12 లక్షలు అస్సలు పాటుటు వడ్డీఉందనీ కుటుంబ సభ్యులు తెలిపారని అప్పులతో పాటు కుటుంబాన్ని పోషించుకోవాల్సిన అవసరం ఉందని పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆత్మహత్య చేసుకున్న బాలస్వామి గుడ్ కుటుంబానికి



10 లక్షల నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు వీరితోపాటు రంగస్వామి, అశోక్ గ్రామ పెద్దలు చిన్న పుల్లారెడ్డి శేఖర్ తదితర రైతులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం ప్రత్యామ్నాయ పంటల సాగు శాస్త్రవేత్తల బృందం







ఆత్మకూరు ఆగస్టు 4 వార్త సాక్ష్యం

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల వారి ఆధ్వర్యంలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులపై అవగాహన సదస్సులు ఆత్మకూరు మండలంలోని నలకాల్వ, కరివెనబి గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏ.డి.ఆర్. డాక్టర్. జయలక్ష్మి మాట్లాడుతూ వాతావరణ మార్పులకు ప్రతిబింబించే విధంగా ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం ఉందని, ఈ పరిస్థితులలో రైతులు అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా మినుము, కొర్ర, సజ్జ, జొన్న వంటి తక్కువ నీటి అవసరం ఉన్న తక్కువ కాలం పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్. మంజునాథ్ మాట్లాడుతూ నేల తేమను కాపాడు కోవడానికి మల్చింగ్ పద్ధతులు పాటించాలని, అలాగే సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రొఫెసర్ డాక్టర్. విజయభాస్కర్ బెట్టు పరిస్థితుల్లో పంటకు ఫోలియర్ పోషకాల పిచికారీ ప్రాముఖ్యతను, చీడపీడల నుండి పంటను ఎలా కాపాడుకోవాలో వివరించారు. సైంటిస్ట్ డాక్టర్. ఫరీదా నీటి ఆదా కోసం సాలు మార్చి నీళ్లు పెట్టడం, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పద్ధతులను వినియోగి ంచాలని సూచించారు. సిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. జయచంద్ర రెడ్డి ఎల్ నినో ప్రభావం వల్ల నేల సారాన్ని ఎలా కాపాడుకోవాలో వివరించారు. ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి హేమలత, రైతులందరూ తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని దాని ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఆచార్య ఎన్జీరంగా మహానంది కళాశాల విద్యార్థులు ఎల్ నినో ప్రభావం గురించి నల్ల కాలువ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సతీష్ కుమార్, నాగ ఉమా మహేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు పార్వతి బాయ్, అశోక్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# సంగమేశ్వరుడు శిఖరానికి మహా మంగళహారతి







**-కృష్ణమ్మ చెంతకు చేరిన సంగమేశ్వరుడు**

**-భారీ వరద ఉధృతతో నీట మునిగిన సంగమేశ్వర ఆలయం**

**-ఆలయ పురోహితులు తేలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో 20 సోమవారాలు ప్రత్యేక పూజలు**

ఆత్మకూరు ఆగస్టు 4 వార్త సాక్ష్యం

నంద్యాల జిల్లా, కొత్తపల్లి మండలంలోని సప్తనదుల సంగమేశ్వర ఆలయ శిఖరానికి కృష్ణా జలాలతో అలయ పురోహితులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ కలిషానికి మహా మంగళహారతి నిచ్చారు.ఎగువ ప్రాంతాల నుంచి కృష్ణ నదికి వరద ఉధృతి పెరగడంతో కృష్ణా జలాలు ఆలయాన్ని చుట్టుముట్టాయి. శ్రీశైలం జలాశయ నీటి మట్ట 885 అడుగులకు చేరడంతో సంగమేశ్వర ఆలయ గోపురం పూర్తిగా నీట మునిగింది. ఈ ఏడాది మార్చి 23వ తేదీ తొలి సోమవారం పూజలు అందుకున్న సంగమేశ్వరుడు సరిగ్గా నేటితో 20 సోమవారాలు భక్తులకు దర్శనమిచ్చారు. మొత్తం 133 రోజులు భక్తులకు దర్శనం భాగ్యం కల్పించిన సంగమేశ్వర స్వామి నదీ గర్భంలోకి జారుకున్నాడు.తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అత్యంత ప్రాచీన, ఆధ్యాత్మిక విశిష్టత కలిగిన పుణ్యక్షేత్రాలలో సంగమేశ్వరం ఒకటి. కృష్ణ, వేణి,తుంగ,భద్ర, భీమా, మలపహారిణి, భవనాసి అనే నదుల కలయికతో సప్తనదీ సంగమంగా ప్రఖ్యాతి గాంచింది. ద్వాపర యుగంలో పాండవులు వనవాస సమయంలో ధర్మరాజు ఇక్కడ వేప చెట్టును నరికి వేపదారు శివలింగాన్ని ప్రతిష్ఠించాడని, అందుకే స్వామి వారిని వేపదారు సంగమేశ్వరుడు అని కూడా పిలుస్తారు . శ్రీశైలం జలాశయం వెనుక తట్టు జలాల్లో ఉండే ఈ దేవాలయం, ప్రతి సంవత్సరం నాలుగు నెలలు భక్తులకు దర్శనమిచ్చి మరో ఎనిమిది నెలలు శ్రీశైలం బ్యాక్ వాటర్లో మునిగిపోతుంది.ఈ సంవత్సరం మార్చి 22వ తారీఖున సంగమేశ్వరాలయం బయటపడగా ఆగస్టు మూడవ తేదీ చివరి సోమవారం ఆలయ గోపురం నీట మునిగింది.

## మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్, చెప్పులు, సబ్బులు, నూనెలు వెంటనే పంపిణీ చేయాలి:ఏఐటీయూసీ

ఆత్మకూరు ఆగస్టు 4 వార్త సాక్ష్యం

ఆత్మకూరు మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు తక్షణమే నూతన యూనిఫామ్‌లు, రక్షణ చెప్పులు మరియు సబ్బులు అందజేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న పి.ఎఫ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ముందుగా మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ కి నాయకులు వినతిపత్రం సమర్పించారు.పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే కొత్త యూనిఫామ్‌లతో పాటు చెప్పులు, సబ్బులు పంపిణీ చేయాలి.2016-2019 పి.ఎఫ్ బకాయిల క్లియరెన్స్2016 నుండి 2019 లో (అప్ కాస్) పరిధిలోకి వచ్చే వరకు ఉన్న పి.ఎఫ్ అమౌంట్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయకపోవడం విచారకరం.మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయంపి.ఎఫ్ సొమ్ము అందకపోవడం వల్ల ఇప్పటివరకు మరణించిన 14 మంది కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఊరకపోయి ఉన్నారని అన్నారు మరణించిన కార్మికుల కుటుంబాలకు మరియు ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులకు రావాల్సిన పి.ఎఫ్ అమౌంట్‌ను వెంటనే చెల్లించి ఆదుకోవాలి. ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఆత్మకూర్ తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్, ఏఐటీయూసీ ఆత్మకూరు అధ్యక్ష కార్యదర్శులు ఎ. బీసన్న, దూద్ పీరా, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## పెద్దపులి మృతి కేసులో ఇద్దరు అనుమానితుల అరెస్ట్



గుంటూరు, ఆగస్టు 4 వార్త సాక్ష్యం

మార్కాపురం జిల్లా గిద్దలూరు అటవీ డివిజన్, రాచర్ల బీట్‌లో ఉన్న గుండ్లకమ్మ అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతి కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. గిద్దలూరుకు చెందిన అంజి, నంద్యాల జిల్లాకు చెందిన వీరాంజనేయులును గుంటూరు జిల్లా మేడికొండూరులో అరెస్ట్ చేశారు. ఆపై వారిద్దరినీ గిద్దలూరుకు తరలించారు. పెద్దపులి మృతిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయిన విషయం తెలిసిందే. పారదర్శక విచారణ చేపట్టాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.20 రోజుల క్రితం మార్కాపురం జిల్లా గిద్దలూరు అటవీ ప్రాంతంలో ఉచ్చులో పడి పెద్దపులి మృతి చెందింది. కొందరు వ్యక్తులు పులి కాళ్లను నరికి గోళ్లను ఎత్తుకుపోవడం కలకలం రేపింది. పులి మరణంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. పెద్దపులి మృతి ఆదోళన కలిగించిందన్నారు. పులి మరణం వెనుక ఉన్న కారణాలను వెలికి తీయాలని, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. పులిది సహజ మరణమా, వేటగాళ్ల దుశ్చర్య, విషప్రయోగం జరిగిందా అనే కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలన్నారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో విస్తృతంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.

## తండ్రి చేతిలో కొడుకు దారుణ హత్య



బనగానపల్లె, ఆగస్టు 4 వార్త సాక్ష్యం

మండలంలోని యనకండ్ల గ్రామంలో మద్యానికి బానిసైన తండ్రి గొడ్డలితో కొడుకును హత్య చేశాడు. ఈ ఘటన సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన జిల్లెళ్ల డొల్లు బాలమద్దిలేటి మద్యానికి బానిసై నిత్యం తాగడానికి డబ్బులు కావాలంటూ భార్య సుబ్బమ్మ, కుమారుడు మధుకృష్ణ(25)ను వేధించేవాడు. కుటుంబ సభ్యులతో గొడవపడి బాలమద్దిలేటి జులాయిగా గ్రామాల్లో తిరుగుతూండే వారు. మధుకృష్ణ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. దీనికి తోడు ఇటీవలే 30గొర్రె పిల్లలను కొనుగోలు చేశారు. వాటిని మేపడం కోసం కోవెలకుంట్ల మండలం లింగాలలో ఉన్న తండ్రిని పిలుచుకొని వచ్చాడు. బాలమద్దిలేటి గొర్రెలను మేపడానికి ఒక్కరోజు వెళ్లారు. తాను లింగాలలో ఉంటే అనవసరంగా యనకండ్లకు తీసుకు వచ్చి గొర్రెలను మేపడానికి పంపుతావా అంటూ భార్య సుబ్బమ్మ, కుమారుడు మధుకృష్ణపై కక్ష పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి ఆరుబయట మధుకృష్ణ నిద్రపోతుండగా మద్యం మత్తులో బాలమద్దిలేటి గొడ్డలితో దారుణంగా దాడి చేసి హత్య చేశాడు. దీంతో అక్కడికక్కడే మధుకృష్ణ మృతి చెందాడు. అనంతరం భార్య సుబ్బమ్మపై బాలమద్దిలేటి దాడికి యత్నించగా ఆమె పారిపోయి ప్రాణాలను రక్షించుకుంది. బనగానపల్లె సీఐ ప్రవీణ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లెకు తరలించారు. మృతుని తల్లి సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు బాలమద్దిలేటిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య అర్చన, ఇరువురు కుమార్తెలున్నారు.

## 30 తులాల బంగారు ఆభరణాల చోరీ

సీతానగరం, ఆగస్టు 4 వార్త సాక్ష్యం



మండల కేంద్రంలో కిరాణా వ్యాపారం చేస్తున్న వక్కలగడ్డ సురేష్ ఇంట్లో చోరీ జరిగింది. 30 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయని సోమవారం బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వ్యాపార నిమిత్తం డబ్బులు అవసరమై బీరువా తెరవడంతో అందులో బంగారు భరణాలు అపహరణకు గురైనట్టు ఆయన గుర్తించారు. సురేష్ కుటుంబంతో పాటు సీతానగరంలోనే నివాసం ఉంటున్నారు. విషయం తెలుసుకున్న సీఐ రంగనా?థం, ఎస్ఐ హేమలత ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా శనివారం రాత్రి బజారు సెంటర్‌లో కూర్మదాసు కిశోర్ ఇంట్లో సుమారు 15 తులాల బంగారం చోరీకి గురైంది. ఆ ఘటన మరవక ముందే సోమవారం అదే ప్రాంతంలో మరో చోరీ వెలుగులోకి వచ్చింది.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
బుధవారం 5 ఆగష్టు 2026

# రాయలసీమను పట్టించుకోరా?

**-ఏక ప్రాంత అభివృద్ధి తగదు**
**-రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కుంచం**



కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 4 వార్త సాక్ష్యం

రాయలసీమను విస్మరించి కోస్తాలోనే అభివృద్ధిని కేంద్రీకరించడం సరైన విధానం కాదని, వెనుకబడిన రాయలసీమ అభివృద్ధి పట్టదా? అని రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భారీ ప్రాజెక్టులు, అభివృద్ధి అంతా రాజధాని, ఉత్తరాంధ్ర ప్రాంతానికే పరిమితం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. సీమ నుంచే ముఖ్యమంత్రులు అవుతున్నా నేటికీ ఈ ప్రాంతం వెనుకబాటుతనానికి గురవుతూనే ఉందన్నారు. రాయలసీమలో ఇంటర్నేషనల్ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదన్నారు. రాయలసీమ ప్రజలు భోగాపురానికి వెళ్లి విమానం ఎక్కాలంటే సమయం, డబ్బు ఎంతో వృథా అన్నారు. తిరుపతిలో ఏర్పాటు చేయాల్సిన విమానాశ్రయాన్ని బోగాపురంలో ఏర్పాటు చేయడం సీమకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని విస్మరిస్తే పుట్టగతులు ఉండవన్నారు. కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, వేలూరు, కృష్ణగిరి, బళ్లారి, రాయచూరు, చిత్రదుర్గ, కోలార్‌తో కలిపి ప్రత్యేక రాయలసీమ ఏర్పాటుకు పోరాడాలని పిలుపునిచ్చారు. రాయలసీమ హక్కుల సాధన కోసం ఈ నెల 22న అనంతపురం పట్టణంలోని ఎన్జీఓ ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు పార్టీ ప్లీనరీ సమావేశాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లీనరీకి మేధావులు, విద్యావంతులు, సీమ ప్రజలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీమకు రావాల్సిన పరిశ్రమలను ఆంధ్ర, కోస్తాకు తరలిపోతున్నా సీమ నేతలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మైనార్టీ నాయకుడు పి.సాదర్ వలి, మహిళా విభాగం అధ్యక్షురాలు రెడ్డిపోగు కళావతమ్మ, రెడ్డి సంఘం రాష్ట్ర నాయకుడు కే.రామాంజనేయరెడ్డి, హసీనా, ముప్పసాని సుధాకర్, సంజీవరాజు పాల్గొన్నారు.

# పాఠశాల భవనానికి రూ.80 లక్షలు

**-దాతల చొరవతో దుంపగడప హైస్కూల్ భవన నిర్మాణం**
**-వాష్ రూమ్స్, కిచెన్ నిర్మాణం కోసం గ్రామస్థుల వినతి**
**-సహకరించని అధికారులు**



ఆకివీడు రూరల్, ఆగస్టు 4 వార్త సాక్ష్యం

దుంపగడపలో దాతల సహకారంతో జడ్పీ పాఠశాల భవన నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సూచనతో పిన్నమరాజు శ్రీనివాస రాజు దాతలను సమీకరించి పాఠశాల భవన నిర్మాణం ప్రారంభించారు. దాతలు దేవీ సీ ఫుడ్స్ సంస్థ, గ్రామస్థులు పిన్నమరాజు ప్రసాదరాజు ఆర్థిక సహకారం రూ. 80లక్షలతో 8 తరగతి గదుల నిర్మాణం చేపట్టారు. నిర్మాణం పూర్తిచేసి సెప్టెంబరులో ప్రారంభించాలని లక్ష్యం.

**-వాష్‌రూమ్, కిచెన్ షెడ్‌పై స్పందించని అధికారులు**

దుంపగడప జడ్పీ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు సుమారు 207 మంది విద్యార్థులు ఉన్నారు. వారిలో 120మంది బాలికలు. ఉపాధ్యాయులు సుమారు 10మంది ఉన్నారు. పాఠశాల భవన నిర్మాణం జరుగుతున్నా వాష్‌రూమ్, కిచెన్ షెడ్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు కాలేదు. గ్రామస్థులు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేదు. పాఠశాల భవనం నిర్మాణం పూర్తయినా వాష్‌రూమ్, కిచెన్ షెడ్ లేకపోతే విద్యార్థులకు ఇబ్బందులు తప్పవని తల్లిదండ్రులు వాపో తున్నారు. దాతల సహకారానికి విలువలేకుడా పోతుందని, అధికారులు నిధులు వెంటనే మంజూరుకు కృషి చేయాలని కోరుతున్నారు.

**-అధికారులు పట్టించుకోవడం లేదు : శ్రీనివాసరాజు**

దాతల సహకారంతో పాఠశాల భవనం నిర్మాణం చేస్తుంటే అధికారులు సహకారం శూన్యం. దాతలను సమీకరించుకున్నా కనీసం వాష్‌రూమ్, కిచెన్ షెడ్ మంజూరు చేయకుంటే ఎలా? అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వెంటనే స్పందించాలి.

# విద్యార్థులకుపెండింగ్ లో ఉన్న ఫీస్ రియంబర్స్మెంట్స్ & మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి

**-ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకుల డిమాండ్**



నందికొట్కూరు ఆగస్టు 4 వార్త సాక్ష్యం

నందికొట్కూరు లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పిడిఎసు జిల్లా సహాయ కార్యదర్శి కె . ఆది మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 10700కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని అలాగే ఆరు నెలల నుంచి పెండింగ్లో ఉన్న సంక్షేమ హాస్టల్లో మెస్ ఛార్జీలు విడుదల చేయాలని పిడిఎసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు తెలియజేశారు రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు తాండవ మాడుతుంటే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటలో జరిగిన అవకాతవకలపై ఎందుకు నోరు మెదపడం లేదని వారన్నారు. వివిధ కోర్సులు చదివితే విద్యార్థులు మాత్రమే స్పోర్ట్స్ కోటాకు సంబంధించి జాబులు కేటాయించాలి కానీ నేషనల్ గేమ్స్ లో పార్టిసిపేట్ చేసి ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్లేస్ వచ్చిన వారికి ఉద్యోగాలు కేటాయించామని ఈ ప్రభుత్వం చెప్తుంది కానీ స్పోర్ట్స్ కోటాకు కావలసిన కనీస విద్యార్హత లేకుండా ఏ విధంగా జాబులు కేటాయిస్తారని ప్రభుత్వం పై మండిపడ్డారు ఇద్దరికీ లేదా అంతకంటే ఎక్కువ మందికి ఒకే కోటలో సెకండ్ ప్లేస్ లో క్వాలిఫై అయినట్లు నకిలీ సర్టిఫికెట్లు పెట్టుకొని జాబులు పొందినట్లు సాక్షాలతో నిరూపిస్తున్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని వారన్నారు వెంటనే డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలో నకిలీ ధృవపత్రాలతో ఉద్యోగం పొందిన వారిని సర్వీసు నుంచి రిమూవ్ చేసి అర్హులైన వారికి ఉద్యోగం నియామక పత్రాలు ఇవ్వాల్సిందిగా కోరారు ఎవరైతే నకిలీ ధ్రువపత్రాలతో ప్రభుత్వాన్ని మోసగించి ఉద్యోగం పొందారు వారి పైన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో ఉద్యమం చూడవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిడిఎసు డివిజన్ నాయకులు జగదీష్, శ్యాం నాయక్, కమిటీ సభ్యులు అజయ్, శివాజీఆది, అంజి, శశిధర్, యశ్వంత్, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 8న సచివాలయ ఉద్యోగుల ధర్నాకి సంపూర్ణ మద్దతు

**-ఏపీ సచివాల హెల్త్ సెక్రటరీ అసోసియేషన్ ఏఐటీయూసీ**
**-ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం. రమేష్ బాబు**

నంద్యాల ఆగస్టు 4 వార్త సాక్ష్యం

రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కై ఆగస్టు 8న విజయవాడ లో చేపట్టే మహా ధర్నా కీ సంపూర్ణ మద్దతు ప్రకటించి ధర్నాలో పాల్గొంటామని ఏపీ సచివాలయం సెక్రటరీ అసోసియేషన్ ఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకై అనేక సంవత్సరాల నుండి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేని పరిస్థితి ఉందన్నారు. ప్రమోషన్ ఛానల్ పై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని,నేషనల్ ఇంక్రిమెంట్స్ ప్రకటించాలని, ఎఫ్ఏసి తో కూడిన అలవెన్స్ మంజూరు చేయాలన్నారు, ఎస్ జి ఎస్ డబ్ల్యూ ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్ ఛానల్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులను,మదర్ డిపార్ట్మెంట్ లకు పంపించాలని, బిఎల్ఓ విధులను సచివాలయ ఉద్యోగులకు మాత్రమే కాకుండా సచివాలయ యేతర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా సమానంగా కేటాయిం చాలని, ప్రత్యేక క్యాంపైన్లు మరియు టార్గెట్ ఆధారిత పనుల్లో మహిళా ఉద్యోగులకు వెసులుబాటు కల్పించాలని అత్యవసర విభాగాల్లో పని చేస్తున్న సిబ్బందికి బయోమెట్రిక్ విధానంలో సడలింపు ఇవ్వాలని




తదితర డిమాండ్ల సాధనకై చేసే పోరాటంలో ఏఐటి యుసి ప్రత్యక్షంగా పాల్గొంటుందని వారు తెలిపారు. ఆగస్టు 8వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి మహా ధర్నా కార్యక్రమంలో సచివాలయ హెల్త్ సెక్రటరీ అసోసియేషన్ మద్దతుగా ఉంటుందని వారు తెలిపారు.

# వాహన షోరూమ్‌లో ఆకస్మిక తనిఖీలు





**-పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై అవగాహన**
**-అధిక ధరలకు వాహనాలు విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు**
**-ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. సత్యనారాయణ రెడ్డి**

ఆత్మకూరు ఆగస్టు 4 వార్త సాక్ష్యం

పట్టణంలో పలు ద్విచక్ర వాహనాల, ట్రాక్టర్ షోరూంలను డీటీఓ శివారెడ్డి ఆదేశాల మేరకు మంగ ళవారం ఆకస్మికంగా తనిఖీలు చేసినట్లు ఆత్మకూ రుఎంవిఐ ఏ. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా షోరూంలలో నిర్వహిస్తున్న కార్యక లాపాలు, సంబంధిత రికార్డులు, చట్టబద్ధ పత్రాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా షోరూమ్ యాజమాన్యం మరియు సిబ్బందికి పీపీపీ,సానుకూల ప్రజాభిప్రాయం గురించి అవగాహన కల్పించామన్నారు. వాహనం విక్రయిం చిన అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున వినియోగదారులకు ఫోన్ కాల్ వెళ్లి, డీలర్ వాహనంపై నిర్ణయించిన ధరకు అదనంగా లేదా అనవసరంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేశారా అనే విషయంపై అభిప్రా యాన్ని తెలుసు కుంటారని వివరిం చారు. వాహన కొనుగోలుదారుల నుండి ఎట్టి పరిస్థితు ల్లోనూ అనధికారిక లేదా అదనపు ఛార్జీలు వసూలు చేయరా దని, ప్రతి లావాదేవీని పారదర్శకంగా నిర్వహించా లని, వినియో గదారులకు నాణ్యమైన సేవలు అందిం చి ప్రభుత్వ ఫీడ్‌బ్యాక్ కాల్ సందర్భంగా సానుకూల స్పందన వచ్చేలా చర్యలు తీసుకో వాలని సూచిం చారు. అనవ సరమైన లేదా అదనపు రుసు ములు వసూలు చేసినట్లు ఫిర్యాదులు అందినట్ల యితే సంబంధిత డీలర్‌పై మోటారు వాహనాల చట్టం మరియు అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# విద్య ఆదివాసీ సమాజాభివృద్ధికి బలమైన ఆయుధం

-ఆదివాసి యువకుడికి విద్యా నేస్తం అభినందనలు
-ఉన్నత చదువులు చదివేందుకు ప్రోత్సాహం అందించిన దాతలు
-వజ్జ రమేష్ ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజనుడికి ఆర్థిక సహాయం

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 4 వార్త సాక్ష్యం



గొప్ప మనుసున్న సీనియర్ న్యాయవాది దసరి నరసింహ మూర్తి ఆదివాసీ గూడెలలో విద్యను అభ్యసిస్తున్న యువతి యువకులకు ప్రోత్సాహం అందించడంలో దాతలు ముందుకు రావాలని( వార్త సాక్ష్యం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ పాత్రికేయుడు వజ్జ రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం పినపాక మండలం జానంపేట సమీపంలోని అమరవరం గ్రామానికి చెందిన ఆదివాసి విద్యార్థి పునెశీ రాకేష్, శంకరయ్య కమల దంపతుల కుమారుడు ఎమ్మెస్సీ కెమిస్ట్రీ కోర్సులో సీటు సాధించడం హర్షించదగ్గ విషయ ంమని కొనియాడారు ఆదివాసి విద్యార్థికి ఉన్నత చదువులు చదివేందుకు ప్రతి ఒక్కరూ మానవ దృక్పథంతో ఆర్థిక సహాయం అందిస్తే ఆదివాసి కుటుంబాలలో వెలుగు నింపిన వారు అవుతారని తెలియజేశారు ప్రస్తుతం సమాజంలో ఆదివాసి కుటుంబాలు నేటికీ అడవుల్లోనే జీవనం కొనసాగిస్తున్న నేపథ్యంలో చదువు పేరుతో విద్యా బాటలు చేస్తున్న ఆదివాసి గిరిజనులకు ఎంత ప్రోత్సాహం అందించిన తక్కువేనని కొనియాడారు మారుతున్న కంప్యూటర్ యుగం కాలంలో ఆదివాసి గిరిజనులపై చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు చూపిస్తే సమాజంతో పాటు ఆదివాసి కుటుంబాలు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసి ఉన్నత చదువులతో ఐఏఎస్ ఐపీఎస్, గ్రూప్ -2 గ్రూప్-1 ఉద్యోగాలకు పోటీపడే విధంగా ఆదివాసి గిరిజనుల చదువులను ప్రోత్సహించేందుకు నేటి యువతరం ముందుకు రావాలని సీనియర్ న్యాయవాది దనసరి నరసింహ మూర్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ పాత్రికేయుడు వజ్జా రమేష్ తెలిపారు, దాతలతో కలిసి తమకు తోచినంత నగదు ఆర్థిక సహాయాన్ని అందించి విద్య, ఆదివాసీ సమాజాభివృద్ధికి బలమైన ఆయుధం అంటూ ప్రోత్సాహం అందించిన దాతలు కొమరం శ్రీను, బిజ్జా అనిల్, సుతారి కృష్ణ సాగర్, లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఆదివాసీ పేద విద్యార్థి కి సహాయం తమ వంతు సహాయం కొరకు ఫోన్ పే నెంబర్ పూనెం రాకేష్ ( ఆదివాసీ విద్యార్థి )7075618847

# శ్రీశైలం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద.. 100 టీఎంసీలకు చేరువలో

-డ్యాంలో 92 టీఎంసీల వరద చేరిక
-నేడు వంద దాటుతుందన్న అంచనా
-రాత్రికి 1.55 లక్షల క్యూసెక్కుల రాక
-జూరాల నుంచి 2.21 లక్షల క్యూసెక్కులు
-ఆలమట్టి నుంచి కొనసాగుతున్న వరద

శ్రీశైలం ఆగస్టు 4 వార్త సాక్ష్యం



శ్రీశైలం జలాశయంలో నీటినిల్వలు వేగంగా పెరుగుతున్నాయి. ఐదు రోజుల కిందట ప్రవాహం మొదలై 820 అడుగుల నుంచి పెరుగుతూ వస్తున్న కృష్ణమ్మ.. సోమవారం సాయంత్రానికి 855.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం 92.048 టీఎంసీల నీరుంది. మంగళవారం సాయంత్రానికి వంద టీఎంసీలకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సోమవారం జూరాల ప్రాజెక్ట నుంచి 2.21 లక్షల క్యూసెక్కులు శ్రీశైలానికి విడుదల చేశారు. రాత్రి సమయానికి శ్రీశైలానికి 1.55 లక్షల క్యూసెక్కులు వచ్చి చేరింది.రోజూ లక్ష క్యూసెక్కులకు పైగా ప్రవాహ ఉధృతి మరో నాలుగైదు రోజులు కొనసాగవచ్చని శ్రీశైలం డ్యాం సీఈ కబీర్ బాషా తెలిపారు. ఎగువన కర్ణాటకలో ఆలమట్టికి వరద కొనసాగుతోంది. ప్రస్తుతం డ్యాంలోకి 1,25,855 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. 1.50 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్‌కు 1,28,954 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా.. 1,40,880 క్యూసెక్కులు వదిలారు. వీటికి భీమా నది వరద జలాలు కలుస్తున్నాయి. దీంతో జూరాలకు మొత్తం 1.92 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ఎగువ నుంచి వచ్చే వరదను దృష్టిలో ఉంచుకొని 2,21,765 లక్షల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. తుంగభద్ర డ్యాంలోకి సోమవారం 57,785 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. తాగునీటి అవసరాల కోసం వివిధ కాలువలకు 1390 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 136 టీఎంసీల నిల్వలున్నాయి. ఎగువ నుంచి 900 క్యూసెక్కులు వస్తున్నాయి. పులిచింతలలో సోమవారం 28.91 టీఎంసీల నిల్వ ఉంది. ప్రకాశం బ్యారేజీలోకి 6958 క్యూసెక్కులు వస్తుంటే.. 6499 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

# వైసీపీ నేతల సాగునీటి ప్రాజెక్టుల రక్షణ యాత్రపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఫైర్

నంద్యాల జిల్లా: ఆగస్టు 4 వార్త సాక్ష్యం



వైసీపీ నేతలు చేపట్టిన రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల రక్షణ యాత్రను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ఆ పార్టీ నేతలు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహించారు. ఓ పక్క నీటి ప్రాజెక్టుల అభివృద్ధి కోసం చంద్రబాబు సర్కార్ వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే.. వైసీపీ నేతలు మాత్రం రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఫ్యాన్ పార్టీ నేతల తీరు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉందని మంత్రి జనార్దన్ రెడ్డి విమర్శించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు గత రెండేళ్లలోనే రూ.12,480 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి జనార్దన్ రెడ్డి వెల్లడించారు. రాబోయే మూడేళ్లలో రాయలసీమ నీటి ప్రాజెక్టుల అభివృద్ధికి ఏకంగా రూ.35 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో సాగునీటి రంగానికి రూ.10,014 కోట్లు కేటాయించి పనులను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. హంద్రీ-నీవా ఫేజ్-2 విస్తరణ పనుల కోసం మరో రూ.1,180 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీశైలం, గోరుకల్లు, అలగనూరు ప్రాజెక్టుల పునరుద్ధరణకు చంద్రబాబు ప్రభుత్వం రూ.610 కోట్లు కేటాయించిందన్నారు. 2014-19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాం లోనే గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణం పూర్తం ఒందని పేర్కొన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ లీకేజీల నివారణ కోసం కూటమి ప్రభుత్వం రూ.54 కోట్లు విడుదల చేసిందని, పనులు కూడా ప్రారం భమయ్యాయని మంత్రి తెలిపారు. వైసీపీ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే అలగనూరు ప్రాజెక్టు మరమ్మ తుల వ్యయం పెరిగిందని బీసీ జనార్దన్ ఆరోపిం చారు. అలాగే రూ.20 కోట్లతో నిర్మించిన దద్దనాల ప్రాజెక్టును కూడా ఐదేళ్లపాటు నిర్లక్ష్యం చేసిందని మంత్రి విమర్శించారు. కానీ, తుంగభద్ర డ్యామ్‌కు ఐదు రోజుల్లోనే తాత్కాలిక గేటును ఏర్పాటు చేసి 30 టీఎంసీల నీటిని కూటమి ప్రభుత్వం కాపాడిందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, రాయలసీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సుభిక్షంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ మేరకు ఉద్యానవన రంగ అభివృద్ధికి రూ.లక్ష కోట్లతో బృహత్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే రాయలసీమకు రెండేళ్లలోనే రూ.4.58 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు తీసుకొచ్చినట్లు వెల్లడిం చారు. ఈ ఏడాది డిసెంబర్‌లో రూ.4 వేల కోట్లతో అల్ట్రాటెక్ రెండో యూనిట్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయను న్నారని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేసినట్లు జనార్దన్ రెడ్డి తెలిపారు. మంత్రి నారా లోకేశ్ నాయ కత్వంలో విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని ప్రశంసిం చారు. పాఠశాల విద్యా ర్థుల కోసం సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. వైసీపీ నేతలకు ధైర్యం ఉంటే అన్ని అంశాలపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సవాల్ విసిరారు.

# సీఆర్డీఏ అథారిటీ 64వ సమావేశం.. కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి నారాయణ..

అమరావతి ఆగస్టు 4 వార్త సాక్ష్యం




రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ 64వ సమావేశం ఈరోజు (మంగళవారం) జరిగినట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సమావేశంలో రాజధాని ప్రాంత అభివృద్ధికి సంబంధించి సీఆర్డీఏ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణం కోసం మోతడక గ్రామంలో 2,340 ఎకరాల భూమిని కేటాయించేందుకు గతంలో తీర్మానం చేశామని, దానికి నేడు అథారిటీ ఆమోదం తెలిపిందన్నారు.పల్నాడు జిల్లాలో దేవదాయశాఖకు చెందిన 244.39 ఎకరాల ఇనాం భూములను ల్యాండ్ పూలింగ్‌లో చేర్చేందుకు సీఆర్డీఏ పచ్చజెండా ఊపిందన్నారు మంత్రి. ఇందుకు రూ.122 కోట్లు చెల్లించేందుకు అంగీకారం తెలిపినట్లు చెప్పారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టును ప్రారంభించామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని తిరిగి చేపట్టినట్లు నారాయణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రేరాకు రెన్యూవల్ ఫీజును రద్దు చేసేందుకు కూడా సీఆర్డీఏ అంగీకారం తెలిపిందన్నారు. రైతులకు యాన్యుటీ కింద గత నెలలో రూ.300 కోట్లు చెల్లించామని మంత్రి తెలిపారు. ఇందుకోసం తీసుకున్న రుణానికి ర్యాటిఫికేషన్ ఇచ్చామని చెప్పారు. డేటా సెంటర్‌కు 9 గిగావాట్ల సామర్థ్యానికి టెండర్లు పిలిచేందుకు అనుమతి ఇచ్చినట్లు నారాయణ పేర్కొన్నారు.అమరావతిలో నెట్‌వర్క్ విస్తరణ కోసం 20 ప్రాంతాల్లో 5జీ టవర్ల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించినట్లు తెలిపారు. రోప్‌వే ప్రాజెక్టును పీపీపీ విధానంలో చేపట్టేందుకు రైల్వేస్టేషన్, బస్ స్టాండ్, దుర్గగుడి, పున్నమి ఘాట్, భవానీ ఐలాండ్ మీదుగా వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు అనుసంధానించేలా అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. క్వాంటమ్ వ్యాలీలో 18 అంతస్తులతో రెండు టవర్ల నిర్మాణానికి రూ.1,205 కోట్లతో ఎల్ అండ్ టీకి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. కృష్ణా నదిపై విజయవాడ-అమరావతి మధ్య భవిష్యత్తులో ఎన్ని వంతెనలు అవసరమవుతాయనే అంశంపై కన్సల్టెంట్‌తో అధ్యయనం చేయించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ భవనాల్లో మన సంస్కృతి ప్రతిబింబించేలా రూపకల్పన చేసేందుకు ఒక కమిటీ ఏర్పాటుకు కూడా అనుమతి ఇచ్చినట్లు చెప్పారు.మరోవైపు, లండన్ ఐ ప్రాజెక్టుకు టెండర్లు పిలిచేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు. సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు దాదాపు పూర్తయ్యాయని, వర్షాలు లేకపోతే ఈ నెల 13వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టవర్లు సిద్ధమయ్యాయని, వాటిని అదే రోజు ముఖ్యమంత్రి జీఏడీకి అప్పగిస్తారని తెలిపారు. మొత్తం క్యాపిటల్ సిటీలో 217 కిలోమీటర్ల పరిధిలో నాలుగు ఎస్టీపీలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కోటి జనాభాను దృష్టిలో ఉంచుకుని గుంటూరు, విజయవాడను కలుపుతూ మెగా సిటీని అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దీనికి అనుగుణంగా వంతెనల నిర్మాణంపై కన్సల్టెంట్ మూడు నెలల్లో నివేదిక సమర్పించనున్నట్లు వెల్లడించారు.

# ఎగువ నుంచి భారీ వరద

-పోతిరెడ్డిపాడును తాకిన కృష్ణమ్మ
-విడుదలకు అనుమతి కోసం ఎదురుచూపు
-గేట్లను సిద్ధం చేస్తున్న కార్మికులు

జూపాడుబంగ్లా, ఆగస్టు 4 వార్త సాక్ష్యం



రాయలసీమ ప్రాంతానికి గుండెకాయ లాంటి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ చెంతకు సోమవారం కృష్ణమ్మ పరుగులు పెడుతూ తాకింది. శ్రీశైలం జలాశయంలోకి ఎగువ ప్రాంతం జురాల ప్రాజెక్టు నుంచి 1.71లక్షల క్యూసెక్కుల వరదనీరు చేరడంతో సాయంత్రానికి నీటిమట్టం 854.5 అడుగులకు చేరిందని నీటిపారుదలశాఖ అధికారులగణాంకాలు చెబుతున్నాయి. గతేడాది ముందస్తుగానే వరదలు రావడంతో జూలై6 వతేదీనే ప్రజాప్రతినిధులు పోతిరెడ్డిపాడు నుంచి దిగువ ఉన్న రాయలసీమ ప్రాంతానికి తాగు, సాగునీటి అవసరాలకోసం విడుదల చేశారు. ఈ ఏడాది ఏపీలో ఎన్‌నీనో ప్రభావంతో తీవ్ర వర్షాభావంతో సాగుచేసిన మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, మినుము పంటలను దున్నేశారు. ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కురిసిన వరదలకు శ్రీశైలం జలాశయంలోకి నీరు చేరుతుండటంతో రైతుల్లో ఆశలు చిగురిస్తు న్నాయి. శ్రీశైలం జలాశయంపై ఆధారప డుతున్న కేసీ,ఎత్తిపోతల పథకాల రైతులు ఉన్నపంటలైనా కాపాడుకో వచ్చన్న ఆ?శతో ఎదురుచూస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ దిగువన ఉన్న తెలుగుగంగ,గాలేరునగరి, కేసీ ఎస్కేప్ కింద ఉన్న రైతులు నీటివిడుదలకోసం ఎదురుచూస్తున్నారు. గేట్లకు చిన్నచిన్న మరమ్మతులు చేస్తున్నారు. ఐరన్‌రో?పలకు గ్రీసును కార్మికులు వేస్తూ నీటివిడుదలకు సిద్దం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి మూడురోజుల్లో అనుమతి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## 57 మందికి రూ.40.42 లక్షలు



బొబ్బిలి, ఆగస్టు 4 వార్త సాక్ష్యం

కష్టాల్లో ఉన్నవారిని పార్టీలకు అతీతంగా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతీ కుటుంబానికి పెద్దకొడుకు మాదిరిగా అండగా నిలుస్తానని ఇచ్చిన మాటను చంద్రబాబు పాటిస్తున్నారని ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన 57 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.40.42,368 చెక్కులను సోమవారం స్థానిక కోటలో పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారుల పార్టీ చూడకుండా ఆపద కాలంలో వారికి సహాయం అందించడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు మాజీ ఎమ్మెల్యే, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు మాట్లాడుతూ ప్రజాసేవలో ఎమ్మెల్యే బేబీనాయన తరిస్తున్నారన్నారు. సీఎంఆర్ఎఫ్ కోసం ఫైల్స్ తయారు చేయడంలో ప్రతిభ చాటుకున్న కోట ఉద్యోగి మజ్జి కృష్ణను అభినందించారు. ఈ సందర్భంగా వారంతా థ్యాంక్యూ సీఎం సార్ అంటూ లబ్ధిదారులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు, పట్టణ, మండల టీడీపీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, వాసిరెడ్డి సత్యనారా యణ, బాడంగి వైస్ ఎంపీపీ పాలవలస గౌరు, సీనియర్ నాయకులు మడక తిరుపతినాయుడు, జగన్నాథంనాయుడు, అడ్డా గోవిందరాజు, కాకల వెంకటరావు, వెలగాడ హైమావతి, వాలేటి తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కరుణించిన వరుణుడు

-ఎం.అలమండలో పిడుగుపడి రైతు మృతి

అనకాపల్లి, ఆగస్టు 4 వార్త సాక్ష్యం



జిల్లాలో సోమవారం భిన్నమైన వాతావరణం నెలకొంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీక్షణంగా కాసింది. మధ్యాహ్నం తరువాత ఆకాశం మేఘావృతమై కొన్ని మండలాల్లో భారీగా, మరికొన్ని మండలాల్లో మోస్తరుగా వర్షం కురిసింది. ఇదే సమయంలో ఈదురుగాలులు వీచడంతో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ వర్షం వరి నారుమడులకు, అపరాల పంటలకు దోహపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఉపశమనం చెందారు. కాగా దేవరాపల్లి మండలం ఎం.అలమండలో పిడుగు పడడంతో రైతు మృతిచెందాడు. అనకాపల్లి పట్టణంలో సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి సుమారు అర్ధగంటపాటు చిరుజల్లులు పడ్డాయి. .బుచ్చెయ్యాేఎట మండలంలోని పలు గ్రామాల్లో మోస్తరు వర్షం పడింది. ఆకాశంలో దట్టంగా కమ్ముకున్న మేఘాలను చూసి భారీ వర్షం కురుస్తుందనుకున్న రైతులు నిరాశ చెందారు. చోడవరం మండలంలో మధ్యాహ్నం మూడు గంటల తరువాత. ఉరుములతో మోస్తరు వర్షం కురిసింది. రావికమతం మండలంలో మోస్తరు వర్షం కురిసింది. పాయకరావుపేట పట్టణంతోపాటు మండల వ్యాప్తంగా సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో భారీ వర్షం పడింది. పట్టణంలో పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. కరణంగారివీధిలో చెట్టు కూలి విద్యుత్ తీగలపై పడడంతో కరెంటు స్తంభం విరిగిపోయింది. అంతకు ముందే విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. సుమారు మూడు గంటల తరువాత విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఎస్.రాయవరం మండలంలోని పలు గ్రామాల్లో సాయంత్రం తరువాత సుమారు గంటపాటు భారీ వర్షం కురిసింది. వరిఆకుమడులు పోసిన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. నక్కపల్లి మండలంలోని నక్కపల్లి, కాగిత, ఉపమాక, బోదిగల్లం, జానకయ్యపేట, సీహెచ్ఎల్‌పురం, పెదతీనార్ల, దొండవాక, రాజయ్యపేట, బోయపాడు తదితర గ్రామాల్లో సాయంత్రం గంటన్నరసేపు భారీ వర్షం కురిసింది. ఇదే సమయంలో గాలులు వీచడంతో రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కోటవురట్ల మండంలో సాయంత్రం తరువాత మోస్తరు వర్షం కురిసింది.మాడుగుల మండలంలో కారుమబ్బులు కుమ్ముకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షం పడలేదు. ఉరుములు, పిడుగులు, ఈదురు గాలులతో మోస్తరు వర్షం కురిసింది. కె.కోటపాడు మండలంలోని పలు గ్రామాల్లో సుమారు గంటసేపు వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. దేవరాపల్లి మండలంలో మధ్యాహ్నం ఉరుములు, పిడుగులతో వర్షం పడింది. కూరగాయల పంటలకు, వరినారు మడులకు ఊపిరి పోసింది. కాగా మండలంలోని ఎం.అలమండలో పొలం పనులు చేస్తున్న సిరపారపు నాయుడు (50)కు సమీపంలో పిడుగు పడడంతో స్పృహ కోల్పోయాడు. స్థానిక రైతులు కె.కోటపాడు సీహెచ్‌సీకి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన ఆళ్ల సన్యాసినాయుడుకు గాయాలయ్యాయి. చీడికాడ మండలంలోని పలు గ్రామాల్లో మోస్తరు వర్షం కురిసింది. ఎలమంచిలి పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో సాయంత్రం ఉరుములతో వర్షం కురిసింది. పరవాడ మండలం లంకెలపాలెం, పరిసర ప్రాంతాల్లో సుమారు గంటపాటు భారీ వర్షం కురిసింది.

# ఆయకట్టు మొత్తం బీడే..!





-పంటలను సాగుచేయని రైతులు

ధర్మవరం(అనంతపురం) ఆగస్టు 4 వార్త సాక్ష్యం

వాన జాడలేక ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం మండలంలోని గొట్లూరు చెరువు వట్టిపోతోంది. దీంతో ఆయకట్టులో వరి సాగుకు రైతులు వెనుకంజ వేస్తున్నారు. వెరసి ఆయకట్టు మాత్రం బీడుగా దర్శనమిస్తోంది. గతేడాది ముందస్తు వర్షాలు, హంద్రీనీవా కాలువ ద్వారా నీరు రావడంతో ఆయకట్టు మొత్తం పంటలు సాగుచేశారు. ఈసారి ఎల్‌నినో ప్రభావంతో చినుకు జాడలేదు. కాలువ ద్వారా నీరు వస్తుందన్న ఆశా లేదు. వర్షాభావ పరిస్థితులు, ఎండల కారణంగా చెరువులో నీరు శరవేగంగా ఇంకిపోతోంది. దీంతో గతేడాది పచ్చని పంటలతో కళకళలాడిన చెరువు ఆయకట్టు ఈసారి బీడుగా దర్శనమిస్తోంది. ఒట్టిపోయిన చెరువు ఎల్‌నినో ప్రభావంతో వాన జాడలేకుండా పోయింది. దీంతో గొట్లూరు చెరువులో నీరు తగ్గిపోతోంది. ఇప్పటికే 70శాతానికిపైగా నీరు ఇంకిపోవడంతో చెరువు ఒట్టిపోతోంది. 652.చ.మీ విస్తీర్ణంలో చెరువు ఉంది. చెరువు కింద 600 ఎకరాల ఆయకట్టు ఉంది. అందులో 695 మంది రైతులు పంటలు సాగుచేసుకుంటున్నారు. గతేడాది వర్షాలు సమృద్ధిగా కురవడంతో మొత్తం వరి సాగుచేశారు. ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఎకరాలో కూడా పంటలు సాగు కాలేదు. వర్షంపై ఆశలు వదులుకున్నారు. హంద్రీనీవా జలాలు వస్తాయన్న నమ్మకం కూడా సన్నగిల్లింది. ఇప్పుడిప్పుడే శ్రీశైలం జలాశయానికి వరద వస్తోంది. డ్యాం నిండినా వరి సాగుకు నీరు వదులుతారన్న ఆశలులేవు. దీంతో పంట సాగుకు రైతులు దూరమయ్యారు. భూగర్భ జలమట్టం తగ్గి బోరుబావులు వట్టిపోయే ప్రమాదం ఉందని అన్నదాతలు వాపోతున్నారు. దీంతో బోరుబావుల కింద పంటల సాగుకు ఆసక్తి చూపట్లేదు.

# యూరియా మాఫియా!





-భూమి లేకున్నా.. ఆధార్ ఉంటే చాలు..!
-యూరియా విక్రయాల్లో అక్రమాలు
-అధిక ధరలకు అమ్ముతూ రైతులను దోచుకుంటున్న వ్యాపారులు
-ఏలూరు ఎంపీకి టీడీపీ నాయకుల ఫిర్యాదు.. ఏవోపై చర్యలకు ఆదేశం

కుక్కునూరు, ఆగస్టు 4 వార్త సాక్ష్యం

కుక్కు రీరు మండలంలో యూరియా పంపిణీలో ఎన్నో అక్రమాలు జరుగుతు న్నాయి. భూమితో పనిలేదు.. కేవలం ఆధార్‌కార్డు ఉంటే చాలు. యూరియా విక్రయాలు జరిగిపోతున్నాయి. ప్రజల ఆధార్ కార్డ్‌కి ఫోన్ నంబర్ లింకై ఉంటే చాలు. వాటి ద్వారా వ్యాపారులు, అక్రమార్కులు యూరియా దోపిడీకి తెరలేపారు.రైతు సేవా కేంద్రాలకు అధిక సంఖ్యలో ఆధా ర్ కార్డులను తీసుకెళ్లడం, భూమి ఉన్నట్లు చూ పించడం, పత్తి విత్తనాలు కొనుగోలు చేసినట్టు రసీదు చూపించి ఫోన్‌న నంబర్ ఓటీపీతో యాప్‌లో పేర్లు నమోదు చేయిస్తున్నారు. అనంతరం ఎరువుల దుకాణం నుంచి ఈ--పాస్ ద్వారా అత్యంత సులువుగా యూరియాను పొందుతున్నారు. ఈ దోపిడీలో వ్యాపారులదే కీలకపాత్ర కావడంతో వారి దగ్గరే పత్తి విత్తనా లు కొనుగోలు చేసినట్టు బిల్లులు రూపొం దిస్తు న్నారు. ఉప్పేరుతో పాటు మరికొన్ని ప్రాం తా ల్లోని ఎరువుల వ్యాపారులు యూరియా దందా లో ఉన్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఇలా అక్రమంగా పొందిన యూరి యాను తెలం గాణ లోని పలు ప్రాంతాలకు యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. వ్యవసాయాధి కారులు లాగిన్ ఓపెన్ చేసి చూస్తే ఏ వ్యక్తి ఆధార్‌కార్డు ద్వారా ఎంత యూరియా తీసుకున్నారో కచ్చితంగా బయటపడుతుంది. భూమి తక్కువగా ఉన్న ఓ ఇంటిలోని నలుగురు కుటుంబ సభ్యుల పేరు మీద 40 బస్తాల యూరియా తీసుకున్నారంటే ఏ మేర అక్రమాలు జరిగాయో అర్థమవుతుంది. అమాయక గిరిజనుల పేరుతో వారి ఆధార్ కార్డులు తీసుకొచ్చి యూరియాను పొంది తెలం గాణ ప్రాంత రైతులకు అమ్ముకోవడంలో వ్యాపా రులు, అక్రమార్కుల పాత్ర ఉంది. ఈ దోపిడీలో వ్యవసాయ సిబ్బంది పాత్ర సైతం ఉందని రైతాంగం ఆరోపిస్తున్నారు.

-అధిక ధరలకు యూరియా అమ్మకం

మండలంలో ఎరువుల వ్యాపారులు రైతాంగా న్ని దోచుకుంటున్నారు. ప్రభుత్వ యాప్ ద్వారా యూరియాను పొందడానికి అర్హులైన రైతులు ఏ ఎరువుల దుకాణానికైనా వెళ్లి తీసుకొవచ్చు. ప్రభుత్వం సబ్సిడీపై యూరియా బస్తాను రూ.267లకు అందిస్తుంది. కానీ వ్యాపారులు రూ.350కి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నా రు. దీనిపై వ్యవసాయాధికారి బాలాజీకి ఫిర్యా దు చేసినా పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారు లు స్పందించి యూరియా అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

-వేసవిలోనే వందలాది బస్తాల తరలింపు

ప్రభుత్వ యాప్ ద్వారా యూరియా అమ్మ కాలు జరుపుతుందని ముందే సమాచారం తెలుసుకున్న వ్యాపారులు వేసవి నుంచే అక్రమాలకు పాల్పడ్డారు. తమ అనుకూలమైన రైతులకు వందలాది యూరియా బస్తాలను అమ్మినట్టు రికార్డులు చూపించి తరలించేశారు. ఈ క్రమంలో యూరియా బస్తాను రూ.400--రూ500కి అమ్ముకుని వ్యాపారులు సొమ్ము చేసుకున్నారు. గతేడాది నిల్వ ఉన్న ఎరువులను సైతం పాత ధరలకు అమ్మకుండా కొత్త ధరలకు అమ్ముతూ దోచేస్తున్నారు.

-ఈ యాప్ ద్వారానే యూరియా అమ్మకాలు..

కుక్కునూరు మండలంలో యూరియా అమ్మకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ ఏఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా జరుగుతున్నట్టు జిల్లా వ్యవసాయాధికారి హబీబ్‌బాషా తెలిపారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో 'యూరియాకు రెక్కలు' శీర్షికన వచ్చిన కథనంపై స్పందిస్తూ వివరణ ఇచ్చారు. రైతుల భూములకు సంబంధించి వెబ్‌ల్యాండ్‌లో ఓపెన్‌లో లేనందున నాన్ వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసి యూరియా సరఫరా చేస్తున్నామన్నారు. ప్రతి రైతుకు ఓటీపీ లేదా వేలిముద్ర వేసిన తరువాతే యూరియా ఇస్తున్నామన్నారు. యూరియా తెలంగాణకు రవాణ అవడం అవాస్తమన్నారు. ఇదిలా ఉండగా ఉప్పేరు నుంచి అక్రమంగా తెలంగాణలోని దంతెలబారు ప్రాంతానికి యూరియా రవాణా జరిగినట్టు ఆరోపణలు వస్తున్నాయి. అక్కడ నుంచి మరి కొందరు బ్రోకర్లు ఇతర ప్రాంతాలకు యూరియాను అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఒక్కో యూరియా బస్తా చేతులు మారుతూ రూ.400 నుంచి రూ.800 వరకు అమ్మకాలు సాగిస్తున్నట్టు సమాచారం.

-ఏలూరు ఎంపీకి ఫిర్యాదు

మండలంలో జరిగిన యూరియా అక్రమా లపై సోమవారం ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్‌ను స్థానిక టీడీపీ నాయకులు కలిసి వివరించారు. వందలాది యూరియా బస్తాలను తరలి వెళ్లిపోవడానికి మండల వ ?యవసాయాధికారి బాలాజీ కారణమని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ఎంపీని కోరారు. దీనిపై ఎంపీ స్పందిస్తూ ఏవో బాలాజీపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయా ధికారి హబీబ్‌బాషాను ఆదేశించారు. రైతాం గానికి యూరియా అందుబాటులో ఉంచి సరఫరా చేయాలన్నారు.

# బిజినెస్

## వై-ఫై, టీవీ, ఓటీటీ ఒకే ప్యాక్‌లో.. జియో కొత్త ప్లాన్లు




జియో హోమ్ తన వినియోగదారుల కోసం కొత్త 3-ఇన్-1 సర్వీస్ ప్యాక్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఒకే ప్లాన్‌లో బ్రాడ్‌బ్యాండ్ వై-ఫై, 1,000కుపైగా లైవ్ టీవీ ఛానళ్లు, 12 ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల సౌకర్యాన్ని కలిపి అందిస్తోంది. విడివిడిగా ప్లాన్లు తీసుకోవడంతో పోలిస్తే తక్కువ ఖర్చుతో ఈ సేవలు లభిస్తాయని సంస్థ తెలిపింది. కొత్తగా రెండు 3-ఇన్-1 ప్లాన్లను ప్రవేశపెట్టింది. 2o1 నెలల ప్లాన్ ధర రూ.2,122. ఇందులో నెలకు రూ.707 చొప్పున 100 బ్రాడ్‌బ్యాండ్ వేగంతో పాటు 1,000కుపైగా లైవ్ టీవీ ఛానళ్లు, 12 ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల యాక్సెస్ లభిస్తుంది. 3o1 నెలల ప్లాన్ ధర రూ.2,222. ఇందులో నెలకు రూ.555 చొప్పున 30 వీఎజూం బ్రాడ్‌బ్యాండ్ వేగం, 1,000కుపైగా లైవ్ టీవీ ఛానళ్లు, 12 ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల సౌకర్యం ఉంటుంది. జియో కొత్తగా టీవీ-ఓన్లీ ప్లాన్లను కూడా ప్రకటించింది. ఐదు నెలల ప్లాన్ ధర రూ.2,000. నెలకు రూ.400 చొప్పున 1,000కుపైగా లైవ్ టీవీ ఛానళ్లు, 200కుపైగా హెచ్‌డీ ఛానళ్లు, 15కుపైగా ప్రాంతీయ భాషల కంటెంట్ అందుబాటులో ఉంటుంది. ఇదే ప్లాన్ రెండు నెలల కాలపరిమితితో రూ.1,000కు కూడా లభిస్తుంది. ఈ ప్లాన్లకు రూ.200 సెటప్ ఫీజు చెల్లించాలి. అలాగే వై-ఫై-ఓన్లీ ప్లాన్లను కూడా జియో అందుబాటులోకి తెచ్చింది. 100 వీఎజూం వేగంతో ఐదు నెలల ప్లాన్ ధర రూ.3,000. నెలకు రూ.600 చొప్పున ఉంటుంది. రెండు నెలల ప్లాన్ ధర రూ.1,500. దీనికి రూ.300 సెటప్ ఫీజు ఉంటుంది. 30 వీఎజూం వేగంతో ఐదు నెలల ప్లాన్ ధర రూ.2,200. నెలకు రూ.450 చొప్పున ఖర్చవుతుంది. రెండు నెలల ప్లాన్ రూ.1,100కు లభిస్తుంది.

## ఈ20 పెట్రోల్ కల్తీపై కేంద్రం స్పష్టత- రోజుకు 12 సార్లు నాణ్యత పరీక్షలు




ఈ20 పెట్రోల్ నాణ్యతపై వస్తున్న సందేహాలకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం స్పష్టత ఇచ్చింది. దేశవ్యాప్తంగా ఇంధన నాణ్యతను చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపింది. ప్రస్తుతం 87 వేలకు పైగా పెట్రోల్ బంకుల్లో రోజుకు 8 నుంచి 12 సార్లు కలుషిత/కల్తీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. దేశంలో ఇప్పటివరకు క్లోరైడ్ కలుషితానికి సంబంధించిన రెండు ఘటనలు మాత్రమే గుర్తించినట్లు పెట్రోలియం, సహజవాయు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆ రెండు పెట్రోల్ బంకుల్లో ఇంధన విక్రయాలను వెంటనే నిలిపివేసినట్లు పేర్కొంది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 2 వేలకుపైగా ఇంధన నమూనాలను క్లోరైడ్, సల్ఫైడ్ కలుషితానికి పరీక్షించినట్లు వెల్లడించింది. ఎక్కడైనా కలుషితం లేదా కల్తీ బయటపడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఇంధన సరఫరా వ్యవస్థ మొత్తాన్ని ఓఎంసీలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిపింది. ఈ20లో కలిపే ఇథనాల్ తప్పనిసరిగా బీఐఎస్ ఐఎస్ 15464 ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కేంద్రం తెలిపింది. ఇథనాల్ స్వచ్ఛత కనీసం 99.6 శాతం ఉండాలని పేర్కొంది. ప్రతి సరఫరాతో పాటు నాణ్యత ధ్రువీకరణ నివేదిక తప్పనిసరిగా ఉండాలని వెల్లడించింది. ఇథనాల్ నిల్వకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ప్రతి ట్యాంకర్‌ను స్వీకరించే ముందు పైభాగం, దిగువ భాగం నుంచి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించింది. ప్రతి డెలివరీకి ముందు కూడా నాణ్యత తనిఖీలు తప్పనిసరిగా చేస్తున్నట్లు పేర్కొంది. 2024 జులై నుంచి 2026 జూన్ వరకు నాణ్యత ప్రమాణాలు పాటించని 302 ట్యాంకర్లను తిరస్కరించినట్లు కేంద్రం వెల్లడించింది. వీటిలో దాదాపు 10,500 కిలోలీటర్ల ఇథనాల్ ఉన్నట్లు తెలిపింది.

## మీ ఫోన్‌కు స్పామ్ కాల్స్ వస్తున్నాయా?- 263 సంస్థలను బ్లాక్‌లిస్ట్ చేసిన కేంద్రం!




దేశవ్యాప్తంగా మొబైల్ వినియోగదారులను వేధిస్తున్న అనవసర వాణిజ్య కాల్స్, సందేశాలపై (యూసీసీ) కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) ఏకంగా 1,83,000 టెలికాం వనరులపై చర్యలు తీసుకున్నట్లు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ నేడు వెల్లడించింది. నిబంధనలు ఉల్లంఘించిన 263 టెలిమార్కెటింగ్ సంస్థలను (సెండర్స్) బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినట్లు స్పష్టం చేసింది. ఈ మూడు నెలల కాలంలో దేశంలోని టెలికాం నెట్‌వర్క్‌లో మొత్తం 73,082 కోట్ల కాల్స్ చోటుచేసుకోగా, వాటిలో 10.85 లక్షల ఫిర్యాదులు స్పామ్ కాల్స్‌కు సంబంధించి నమోదయ్యాయి. అంటే, ప్రతి పది లక్షల కాల్స్‌కు సగటున 1.5 ఫిర్యాదులు అందినట్లు ప్రభుత్వం పేర్కొంది. మొత్తం ఫిర్యాదుల్లో 89 శాతం 'ట్రాయ్'కు చెందిన డీఎన్డీ (డీఎన్‌డీ) యాప్ ద్వారానే వచ్చినట్లు తెలిపింది. స్పామ్ కాల్స్‌ను అరికట్టేందుకు బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా అవుట్‌గోయింగ్ కాల్స్ నిలిపివేయడం, సిమ్ కార్డులను దీర్ఘకాలికంగా డిస్‌కనెక్ట్ చేయడం, అన్ని ఆపరేటర్ల నెట్‌వర్క్‌లలో సెండర్లను బ్లాక్‌లిస్ట్ చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నామని మంత్రిత్వ శాఖ వివరించింది. టెక్నాలజీ సాయంతో కూడా స్పామ్ కాల్స్‌కు కళ్లెం వేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏఐ ఆధారిత వ్యవస్థ ద్వారా సుమారు 2,443 కోట్ల అనుమానిత స్పామ్ కాల్స్, ఎస్సెమ్మెస్‌లను గుర్తించినట్లు వెల్లడించింది. దీనివల్ల వినియో గదారులు అప్రమత్తమై, ఆ కాల్స్‌ను తిరస్కరి ంచడానికి లేదా జాగ్రత్తగా స్వీకరించడానికి అవకాశం కలిగింది. అంతేగాక అనుమానిత సెండర్లకు కేవలం వారం రోజుల్లోనే 2.43 లక్షల హెచ్చరిక నోటిఫికేషన్లు జారీ చేసినట్లు పేర్కొంది. వినియోగదారులు తమకు అనవసర ప్రచార కాల్స్, సందేశాలు రాకుండా ఉండేందుకు డీఎన్డీ సేవలను వినియో గించుకో వాలని ప్రభుత్వం సూచించింది. ట్రాయ్ డీఎన్డీ యాప్, టెలికాం సర్వీస్ ప్రొవైడర్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా, లేదా 1909 నంబర్‌కు కాల్ చేసి గానీ, ఎస్సెమ్మెస్ పంపి గానీ డీఎన్డీ ప్రాధాన్యతలను నమోదు చేసుకోవచ్చు. అయితే, ఇప్పటికీ దేశంలో 112 కోట్ల మందికి పైగా సబ్‌స్క్రైబర్లు డీఎన్డీ కోసం నమోదు చేసుకోలేదని, దీంతో వారికి రిజిస్టర్డ్ టెలిమార్కెటర్ల నుంచి వాణిజ్య సందేశాలు వస్తున్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. డీఎన్డీ నమోదు చేసుకున్న వారి ఫోన్లకు 148 కోట్ల ప్రచార కాల్స్, 730 కోట్ల ప్రచార ఎస్సెమ్మెస్‌లు రాకుండా విజయవంతంగా అడ్డుకున్నట్లు వివరించింది. వినియోగదారుల సౌలభ్యం కోసం ప్రచార కాల్స్‌కు 140 సిరీస్‌ను, బ్యాంకింగ్, ఫైనాన్స్, ప్రభుత్వ సేవల వంటి లావాదేవీల కాల్స్‌కు 1600 సిరీస్‌ను ట్రాయ్ ప్రత్యేకంగా కేటాయించిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ నంబర్ల ద్వారా కాల్స్ వస్తే వాటిని సులభంగా గుర్తించే వీలుంటుంది.

## టీమిండియాలో షమీకి దారులు మూసుకున్నట్టేనా?.. సెలక్టర్ల సందేశం ఇదే!



టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తరచూ గాయాల బారిన పడటం జట్టు యాజమాన్యానికి పెద్ద తలనొప్పిగా మారింది. తాజాగా ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడినప్పటికీ, శ్రీలంకతో జరగబోయే టెస్ట్ సిరీస్‌కు బుమ్రా మరోసారి గాయంతో దూరమయ్యాడు. అతని స్థానంలో జమ్మూ కశ్మీర్ యువ పేసర్ ఆకిబ్ నబీకి బీసీసీఐ అవకాశం కల్పించింది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన నబీకి చోటు దక్కడంపై హర్షం వ్యక్తమవుతున్నప్పటికీ, ఈ నిర్ణయం సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ కెరీర్‌పై తీవ్రమైన ప్రశ్నలను రేకెత్తిస్తోంది.గత కొంతకాలంగా షమీ టీమిండియాకు దూరంగా ఉంటున్నాడు. అతను 2023 నుంచి టెస్టులకు, గత ఏడాది నుంచి వన్డేలకు, 2025 నుంచి టీ20లకు ఎంపిక కాలేదు. తొలుత ఫిట్‌నెస్ సమస్యలతో పక్కనపెట్టినా, గత ఏడాదిగా దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్నప్పటికీ జాతీయ జట్టులోకి అతనికి పిలుపు అందడం లేదు.షమీ పునరాగమనంపై బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌ను ప్రశ్నించగా, టెస్ట్ క్రికెట్‌కు అవసరమైన ఫిట్‌నెస్ అతనికి లేదని స్పష్టం చేశాడు. అయితే, వాస్తవ గణాంకాలు మరోలా ఉన్నాయి. షమీ తన చివరి ఏడు రంజీ ట్రోఫీ మ్యాచ్‌లలో ఏకంగా 1383 బంతులు వేసి, 16.72 సగటుతో 37 వికెట్లు పడగొట్టాడు. ఇందులో మూడుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన, కెరీర్ బెస్ట్ గణాంకాలు (8/90) కూడా ఉన్నాయి. ఇంత శ్రమించినా ఫిట్‌నెస్ లేదనడం చర్చనీయాంశంగా మారింది.మరోవైపు శ్రీలంకతో సిరీస్‌కు ఎంపికైన ఆకిబ్ నబీ రంజీ సీజన్‌లో అద్భుతంగా రాణించాడు. కేవలం 12.56 సగటుతో 60 వికెట్లు తీసి అందరి దృష్టిని ఆకర్షించాడు. అతని ప్రదర్శనకు గుర్తింపు లభించింది.ఈ ఎంపికతో అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ షమీకి, ఇతర సీనియర్ ఆటగాళ్లకు ఒక స్పష్టమైన సందేశం పంపినట్లు కనిపిస్తోంది. కేవలం దేశవాళీలో రాణిస్తే సరిపోదు, జాతీయ జట్టులో చోటు కోసం పోటీ పడుతున్న యువ ఆటగాళ్ల కంటే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, పూర్తి ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సిందే. ఇకపై యువ ఆటగాళ్లు కేవలం జట్టును నింపడానికి కాకుండా, వారి ప్రదర్శన ఆధారంగా నేరుగా తుది జట్టులో స్థానం కోసం పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో షమీ తిరిగి జట్టులోకి రావడం మరింత కష్టతరం కానుంది.

## టీమిండియాలో కలకలం.. కోచ్ గౌతం గంభీర్‌పై సీనియర్ల ఫిర్యాదు?



భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కోచింగ్ శైలిపై జట్టులోని కొందరు సీనియర్ ఆటగాళ్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. రాహుల్ ద్రవిడ్ తర్వాత కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గంభీర్ పద్ధతులపై తమకున్న అభ్యంతరాలను కొందరు సీనియర్లు... మాజీ క్రికెటర్లతో పాటు బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్‌లోని సభ్యులకు అనధికారికంగా తెలియజేసినట్లు సమాచారం. ఈ పరిణామంతో గంభీర్‌పై ఒత్తిడి పెరుగుతోంది.జట్టు ఓటమికి గంభీర్ బాధ్యత స్వీకరించడానికి ఇష్టపడటం లేదని, ఓటమి భారాన్ని ఆటగాళ్లు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లేదా సహాయక సిబ్బందిపై నెట్టేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఓ నివేదిక పేర్కొంది. ఓటమికి కారణం యాజమాన్య నిర్ణయాలు కాదన్నట్లుగా అతను వ్యవహరిస్తున్నాడని, ఈ భావనే ఆటగాళ్లలో అసంతృప్తికి కారణమవుతోందని తెలుస్తోంది. ఈ వ్యవహారం డ్రెస్సింగ్ రూమ్‌లోనూ చర్చనీయాంశంగా మారినట్లు సమాచారం. ఈ పరిణామాలపై బోర్డు అధికారులు కూడా ఆందోళన చెందుతు న్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, ఈ అనధికారిక ఫిర్యాదులు, ఆరోపణలు ఎలా ఉన్నప్పటికీ గౌతమ్ గంభీర్‌పై బీసీసీఐ పూర్తి విశ్వాసంతో ఉన్నట్లు స్పష్టమవుతోంది. జట్టులో ఇప్పటికీ అతడే కీలక అధికారిగా, సర్వాధికారాలు కలిగిన వ్యక్తిగా కొనసాగు తున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలలో వైట్-బాల్ సిరీస్ లలో ఓటములు, స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్టుల్లో వైట్‌వాష్, దక్షిణాఫ్రికాతో సిరీస్ ఓటమి వంటి ఫలితాల నేపథ్యంలో గంభీర్ కోచింగ్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా శ్రీలంకతో జరగబోయే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ గంభీర్, అతని కోచింగ్ బృందానికి అత్యంత కీలకంగా మారింది. పలువురు కీలక ఆటగాళ్లు గాయాల కారణంగా ఈ సిరీస్‌కు అందుబాటులో లేకపోవడం వారికి అదనపు సవాల్‌గా మారింది. ప్రస్తుతానికి ఈ చర్చలన్నీ అనధికారిక స్థాయిలోనే ఉన్నాయని, గంభీర్‌కు బోర్డు మద్దతు కొనసాగుతుందని స్పష్టమవుతోంది.

# స్పోర్ట్స్

## అర్ష్‌దీప్‌కు చోటు.. అభిషేక్ శర్మకు నిరాశ దులీప్ ట్రోఫీ నార్త్ జోన్ టీమ్ ఇదే



దేశవాళీ క్రికెట్ టోర్నీ దులీప్ ట్రోఫీ-2026 కోసం నార్త్ జోన్ తమ జట్టును ప్రకటించింది. ఆగస్టు 23 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో జట్టు సారథ్య బాధ్యతలను జమ్మూ కశ్మీర్‌కు చెందిన 24 ఏళ్ల వికెట్ కీపర్-బ్యాటర్ కన్హయ్య వాధ్వాన్ చేపట్టనుండగా, ఢిల్లీ ఆటగాడు ఆయుష్ బదోని వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ జట్టులో టీమిండియా పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కంబోజ్‌లకు చోటు కల్పించారు. ఇటీవల రంజీ ట్రోఫీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జమ్మూ కశ్మీర్ జట్టు నుంచి కమ్రాన్ ఇక్బాల్, అబ్దుల్ సమద్, అబిద్ ముస్తాక్, సునీల్ కుమార్, యుధ్వీర్ సింగ్ వంటి పలువురు ఆటగాళ్లను సెలక్టర్లు ఎంపిక చేశారు. దేశవాళీ క్రికెట్‌లో వారు కనబరిచిన ప్రదర్శనకు దక్కిన గుర్తింపుగా దీనిని పేర్కొనవచ్చు. అయితే, పంజాబ్‌కు చెందిన స్టార్ ఆటగాళ్లు అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రన్ సింగ్‌లకు ఈ జట్టులో చోటు దక్కలేదు. మరోవైపు, టీమిండియా శ్రీలంక పర్యటన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్, ఆకిబ్ నబీలు అందుబాటులో లేరని సెలక్షన్ కమిటీ స్పష్టం చేసింది. సీనియర్ ఆటగాడు పరాస్ డోగ్రా (41) పేరును కూడా సెలక్టర్లు పరిగణనలోకి తీసుకోలేదు. కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన కన్హయ్య వాధ్వాన్ తన ఫస్ట్-క్లాస్ కెరీర్‌లో ఇప్పటివరకు 16 మ్యాచ్‌లు ఆడి 883 పరుగులు చేశాడు. అతను 2018-19 సీజన్‌లో కేవలం 17 ఏళ్ల వయసులోనే రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేయడం గమనార్హం.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
బుధవారం 5 ఆగష్టు 2026

## శంకర్ కుమార్తె అదితి కొత్త చిత్రం 'వన్స్ మోర్' ఆగస్టు 28న గ్రాండ్ రిలీజ్!

ప్రముఖ దర్శకుడు శంకర్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న అదితి శంకర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త చిత్రం 'వన్స్ మోర్'. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ రొమాంటిక్ డ్రామా విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అర్జున్ దాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్టు వెల్లడించింది. విఘ్నేశ్ శ్రీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ప్రకటనతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మిలియన్ డాలర్ స్టూడియోస్ తమ సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని పంచుకుంది. "పండగ రోజు ఇదే. నిరీక్షణకు తెరపడి ప్రేమ మొదలయ్యే చోటు. మా ప్రేమ క్యాలెండర్‌లో ఇష్టమైన తేదీ దొరికింది. 'వన్స్ మోర్' ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది" అని పోస్ట్ చేసింది.ఈ సినిమాకు పలు ఆకర్షణలు ఉన్నాయి. ముఖ్యంగా, మలయాళంలో 'హృదయం', తెలుగులో 'హాయ్ నాన్న' వంటి చిత్రాలతో చార్ట్‌బస్టర్ ఆల్బమ్స్ అందించి సంచలనం సృష్టించిన ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్, ఈ సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన కొన్ని పాటలు సంగీత ప్రియులను ఆకట్టుకుంటున్నాయి.అర్జున్ దాస్, అదితి శంకర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో మోడల్, నటి సోనా ఒలికల్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు అరవింద్ విశ్వనాథన్ సినిమా టోగ్రఫీ అందిస్తుండగా, నాష్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. రాజ్ కమల్ ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. మిలియన్ డాలర్ స్టూడియోస్ పతాకంపై యువరాజ్ గణేశన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హరీశ్ దురైరాజ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, విజయ్ ఎంపీ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.



## జ్యోతిక నాపై నమ్మకం ఉంచింది- అందుకే ఆ సాహసం చేశా: సూర్య

స్టార్ హీరో సూర్య తన 'కరుప్పు' సినిమా విడుదల సమయంలో ఎదుర్కొన్న తీవ్ర ఆర్థిక కష్టాల గురించి తాజాగా వెల్లడించారు. సినిమా విడుదలకు చివరి నిమిషంలో అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చిందని, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అండగా నిలబడిందని ఆయన తెలిపారు.ఆర్‌జే బాలాజీ దర్శకత్వంలో త్రిషతో కలిసి సూర్య నటించిన 'కరుప్పు' చిత్రం 2026 మే 14న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని ఆర్థిక సమస్యల కారణంగా ఒకరోజు ఆలస్యమైంది. తమిళనాడులో పంపిణీకి సంబంధించిన లావాదేవీలు కొలిక్కి రాకపోవడంతో ఆ రోజు ఉదయం షోలు రద్దయ్యాయి. దీంతో సూర్య స్వయంగా రంగంలోకి దిగి, వ్యక్తిగతంగా భారీ మొత్తం చెల్లించడంతో పాటు అదనపు నిధులు సమకూర్చి మే 15న సినిమాను విడుదల చేశారు. అనేక అడ్డంకులను దాటుకుని విడుదలైన ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సంచలన విజయం నమోదు చేసింది.ఈ నేపథ్యంలో 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఆనాటి పరిస్థితులను గుర్తుచేసుకున్నారు. "ఈ విషయంలో జ్యోతికకు థ్యాంక్స్ చెప్పాలి. అది చాలా పెద్ద ఆర్థిక భారం. చివరి నిమిషంలో నా మీద పడింది. నేను అదనపు రుణాలు తీసుకుంటున్నప్పుడు ఆమె నాపై నమ్మకం ఉంచింది. ఒకవేళ ఏదైనా తేడా వస్తే, కుటుంబంగా మేమంతా కష్టాలు పడాల్సి వచ్చేది. అయినా ఆమె నా నిర్ణయాన్ని నమ్మింది" అని సూర్య వివరించారు.అయితే, జ్యోతిక మాత్రం ఈ ప్రశంసను స్వీకరించలేదు. "ఈ క్రెడిట్ నేను తీసుకోను. ఇదంతా పూర్తిగా ఆయన కృషే. సినిమాను విజయవంతం చేయాలనే ఆయన ఔదార్యం వల్లే ఇది



సాధ్యమైంది" అని ఆమె బదులిచ్చారు. ఈ విజయం వెనుక దర్శకుడు ఆర్‌జే బాలాజీ, ఇతర ఫైనాన్షియర్ల కృషి కూడా ఉందని సూర్య పేర్కొన్నారు.

## నా శరీరాన్ని యంత్రంలా చూశాను: గాయంపై స్పందించిన రష్మిక

ప్రముఖ నటి రష్మిక మందన్న ఇటీవల తాను షూటింగ్ లో గాయపడడంపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తాను నటిస్తున్న 'మైసా' సినిమాలోని ఓ డ్యాన్స్ సన్నివేశం చిత్రీకరిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని, ప్రస్తుతం తాను కోలుకుంటున్నానని తెలిపారు. తన గాయం గురించి, విశ్రాంతి గురించి వివరిస్తూ సోమవారం ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. "గాయాలు చాలా బాధిస్తాయి. ఈ విషయం ఎవరికీ తెలియకూడదని నేను నిజంగా ఆశించాను. కానీ, ఇప్పుడు అందరికీ తెలిసింది. ఇన్ని రోజులు కనిపించనందుకు క్షమించండి. నేను మళ్ళీ వచ్చేశాను. ఇది జరిగి కొంతకాలం అయింది. వరుసగా ఇది నాకు మూడో గాయం. నా శరీరాన్ని యంత్రంలా కాకుండా, మనిషి శరీరంలా చూడటం నేను కచ్చితంగా నేర్చుకోవాలి" అని రష్మిక తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తన గాయం తీవ్రతను వివరిస్తూ, "ఈ గాయం గురించి ఎలా చెప్పాలంటే.. మన తుంటికి, కాలికి మధ్య నాలుగు టెండన్లు ఉంటాయి. వాటిలో నా కుడి వైపు ఉన్న ఒక టెండన్ తెగిపోయింది. అది మళ్లీ అతుక్కుంటేనే నేను కాలు పైకి ఎత్తగలను. 'మైసా' సినిమాలోని డ్యాన్స్ షూట్‌లో ఇది జరిగింది. నేను ఇప్పటివరకు చేసిన చిత్రాల్లో ఇదే అత్యంత అగ్రెసివ్ ఫిల్మ్ అని చెప్పొచ్చు. కానీ కంగారు పడకండి. నొప్పి ఉన్నా భరించలేనిది ఏమీ కాదు" అని ఆమె వివరించారు. ఈ గాయాన్ని దేవుడు తనకు బలవంతంగా ఇచ్చిన సెలవుగా భావిస్తున్నానని రష్మిక పేర్కొన్నారు. "నాకు నేనైతే ఎప్పుడూ బ్రేక్ తీసుకోను కాబట్టి, దేవుడే ఈ రూపంలో నాకు విశ్రాంతి ఇచ్చాడనిపిస్తోంది. నాకు తగిలిన ఈ గాయాలన్నీ యాదృచ్ఛికంగా జరిగినవే. ఇది బలవంతపు సెలవు అయినా, నేనేమీ బాధపడటం లేదు. ఈ సమయంలో చాలా పజిల్స్ పూర్తి చేస్తున్నా. వాటిలో నేను ఇంత బాగా ఆడతానని నాకు తెలియదు" అని ఆమె తెలిపారు. వర్కవుట్లు చేయలేకపోవడంపై తన ఆందోళనను కూడా పంచుకున్నారు. "నేను వర్కవుట్లు, రన్నింగ్ బాగా చేయడం వల్లే ఫిట్‌గా ఉంటాను. ఇప్పుడు కొంతకాలం వాటికి దూరంగా ఉండాలి. వర్కవుట్ చేయలేకపోతే నేను తినడం మొదలుపెడతాను. స్వీట్స్ ఎక్కువగా తింటాను. దానివల్ల బరువు పెరిగే అవకాశం ఉంది.



ప్రస్తుతానికి ఇదే నా అప్‌డేట్. త్వరలోనే మళ్లీ మిమ్మల్ని కలుస్తాను. ఎవరూ కంగారు పడకండి" అంటూ తన అభిమానులకు భరోసా ఇచ్చారు.

## నీట్ నిరసనలు: నటి భూమి పెడ్నేకర్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో దుమారం

బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నీట్-యూజీ 2026 నిరసనల్లో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి కొందరు వాడిన అసభ్య పదజాలంపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఈ దుమారానికి కారణమయ్యాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఒక వీడియోలో భూమి మాట్లాడుతూ.. నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందని, అయితే ఆవేశంలో వాడే భాష సరిగా లేదని విమర్శించింది. "మన దేశ యువత మాట్లాడే పద్ధతి ఇది కాదు. దేశంలో అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి గురించి ఇలా మాట్లాడటం మన సంస్కృతి కాదు" అని ఆమె హితవు పలికింది. గౌరవప్రదమైన చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆమె అభిప్రాయపడింది. అయితే, భూమి పెడ్నేకర్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జులై 20న విద్యార్థులు శాంతియుతంగా పార్లమెంట్ వైపు మార్చ్ చేస్తుండగా, పోలీసులు వారిపై లాఠీఛార్జ్ చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించిన ఘటనను ఆమె ప్రస్తావించకపోవడాన్ని చాలామంది తప్పుబట్టారు. "విద్యార్థులపై జరిగిన హింసను వదిలేసి, వారు వాడిన భాష గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసం?" అని ఒక నెటిజన్ ప్రశ్నించాడు. "ఏసీ కార్లలో కూర్చుని సలహాలు ఇవ్వడం చాలా సులభం" అని మరో యూజర్ కామెంట్ చేయగా.. "మంత్రులు అసభ్య పదజాలం వాడినప్పుడు కూడా ఇలాగే స్పందిస్తారా?" అని ఇంకొకరు నిలదీశారు. విద్యార్థులపై జరిగిన దాడి, వ్యవస్థలోని లోపాలు వంటి అసలు సమస్యలను పక్కదారి పట్టించి, కేవలం భాషపైనే దృష్టి పెట్టడం సరికాదని పలువురు విమర్శించారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.